APTEL/25/A4660

ANDHRA JANANAADU TELUGU DAILY

# ఆంధ్ర జనానాడు

తెలుగు దినపత్రిక

ఆంధ్ర జనానాడు

ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో జిల్లాల వారీగా, మండలాల వారిగా విలేఖర్లుగా పని చేయడానికి అనుభవం కలిగిన లేక కొత్తగా ఆసక్తి కలిగిన వారు

సంప్రదించండి

89195 17176

ఎడిటర్ : ఎం. ఎ. నవీన్ కుమార్ సంపుటి : 01 సంచిక : 143 పేజీలు : 08, వెల : 1/- బుధవారం 03 - 06 - 2026

Published From : Anantapuram, East Godavari, Kurnool, VishakaPatanam,Guntur, Prakasam, Nellore, Kadapa,Chittor

## మెగాసిటీగా మారేలా రాజమహేంద్రవరం అభివృద్ధి పనులు

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- గోదావరి పుష్కరాలపై వివిధ శాఖలతో సీఎం చంద్రబాబు సమీక్ష
- అఖండ గోదావరి ప్రాజెక్టుపై మంత్రుల కమిటీతో సమగ్రంగా చర్చించిన సీఎం
- పవన్ కల్యాణ్ సూచనలు కూడా పరిగణనలోకి తీసుకుని పనిచేయాలని ఆదేశం



అమరావతి :

గోదావరి పుష్కరాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అన్నిశాఖలు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. గోదావరి పుష్కరాల నిర్వహణపై, సీఎం వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. గోదావరి నది రాష్ట్రంలో 212 కిలోమీటర్ల పొడవున ప్రవహిస్తోందని పోలవరం జిల్లా గుండాలలో మొదటి పుష్కర ఘాట్, కోనసీమ జిల్లా అంతర్వేది, బలుసుతిప్ప, కాకినాడలోని గోవాలంక, పశ్చిమగోదావరిలోని నర్సాపురంలో చివరి ఘాట్ నిర్మాణ ప్రతిపాదనలు చేసినట్లు అధికారులు వివరించారు. మొత్తం 6జిల్లాల్లో 525 ఘాట్లను పుష్కరాల కోసం సిద్ధం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న 288 ఘాట్లతో సహా కొత్తగా 237 ఘాట్లను నిర్మించాలని అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ సారి పుష్కరాల్లో పుణ్య స్నానాల కోసం 9 నుంచి 10 కోట్లమంది భక్తులు వస్తారని అంచనా వేశారు.మెగాసిటీగా రాజమహేంద్రవరం: పుష్కర ఘాట్లు, రోడ్లు, టెంట్లు, మరుగుదొడ్లు సహా ఇతర మౌలిక సదుపాయాల కల్పన కోసం - మిగతా 2 లో

## నాకు ఆంధ్రాలోనే ముఖ్యమంత్రి అయ్యే దిక్కులేదు

- జనసేన అధినేత పవన్ కల్యాణ్
- హైదరాబాదులో పవన్ ప్రెస్ మీట్
- తాను రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నించడంలేదని స్పష్టీకరణ
- కొందరు కావాలనే ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఆగ్రహం
- బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని ఉద్ఘాటన

హైదరాబాద్ :

"నాకు ఆంధ్రప్రదేశ్‌లోనే ముఖ్యమంత్రి అయ్యే దిక్కు లేదు, ఇక తెలంగాణలో ఎందుకు అవుతాను" అంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ తనపై వస్తున్న విమర్శలకు ఘాటుగా బదులిచ్చారు. తెలంగాణలో రాజకీయ లబ్ధి కోసమే తాను ప్రయత్నిస్తున్నానంటూ కొందరు చేస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పవన్ మాట్లాడుతూ, తనను, జనసేనను లక్ష్యంగా చేసుకుని కొందరు పనిగట్టుకుని ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు."భారత రాష్ట్ర సమితిని కేసీఆర్ గారు ఆంధ్రాలో ప్రారంభించినప్పుడు, నేను మనస్ఫూర్తిగా స్వాగతించాను. ఒక రాజకీయ పార్టీని దేశంలో ఎక్కడైనా పెట్టుకోవచ్చు. గుంటూరులో బీఆర్ఎస్ కార్యాలయం పెట్టి, జనసేనలో పనిచేసిన నాయకుడిని అధ్యక్షుడిగా నియమించినా నేను ఆహ్వానించాను. అలాంటప్పుడు, జనసేన తెలంగాణలో అడుగుపెట్టకూడదు అనడం ఎంతవరకు సబబు - మిగతా 2 లో

## నేపాల్ ప్రధాని వ్యాఖ్యలపై భారత్ ఘాటు స్పందన

- భారత్-నేపాల్ సరిహద్దు వివాదంలో మూడో దేశం జోక్యం కుదరదని స్పష్టం చేసిన భారత్
- ఇది పూర్తిగా ద్వైపాక్షిక అంశమని భారత విదేశాంగ శాఖ వెల్లడి
- భారత్, నేపాల్ పరస్పరం భూభాగాలు ఆక్రమించుకున్నాయన్న నేపాల్ ప్రధాని వ్యాఖ్యలు
- ద్వైపాక్షిక చర్చలకే కట్టుబడి ఉన్నామని భారత్ స్పష్టీకరణ

ఢిల్లీ :

భారత్, నేపాల్ మధ్య ఉన్న సరిహద్దు వివాదం పూర్తిగా ద్వైపాక్షిక అంశమని, ఇందులో మూడో దేశం ప్రమేయానికి ఆస్కారమే లేదని భారత్ మరోసారి స్పష్టం చేసింది. ఇరు దేశాల మధ్య ఉన్న సమస్యలను చర్చల ద్వారా, చారిత్రక ఆధారాల ప్రాతిపదికన పరిష్కరించుకోవాలని పేర్కొంది.నేపాల్ ప్రధాని బాలేంద్ర షా ఇటీవల పార్లమెంటులో చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో భారత్ స్పందించింది. సరిహద్దు సమస్య పరిష్కారానికి భారత్, చైనాలతో మాట్లాడడమే కాకుండా, - మిగతా 2 లో

2 లో

### ప్రపంచంలో అతి పెద్ద పాము ఇదే!

- 30 అడుగుల పొడవు, 250 కిలోల బరువు గ్రీన్ అనకొండ
- అమెజాన్ నదికి అసలు రూపం... అనకొండను దైవంగా కొలిచే గిరిజనులు
- ప్రపంచంలోనే అత్యంత బరువైన పాము... అనకొండ వెనుక ఆధ్యాత్మిక రహస్యం

## వన్‌టైమ్ ఎమ్మెల్యేలుగా మిగిలిపోకూడదు మళ్లీ గెలవాలి

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- పవర్ ఆఫ్ సైకిల్ చాటేందుకు నెలలో కొన్ని రోజులు సైకిల్‌పై వెళ్తానన్న సీఎం
- సైకిల్ పవర్ చూపించేందుకు ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ సైకిల్ వాడండని సూచన

అమరావతి :

చిన్న పామైనా పెద్ద కర్రతో కొట్టాలనే సామెత తరహాలో గొడ్డలి పార్టీ విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. లేకుంటే విషం చిమ్ముతూనే ఉంటుందని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. తాను ఎన్నో పోరాటాలు చేశానని కానీ నీచులతో ఎప్పుడూ పోరాటాలు చేయలేదని అన్నారు. పార్టీ పెట్టినప్పటి నుంచి హిందూపురం, కుప్పం సహా ఇంకొన్ని నియోజకవర్గాల్లో గెలుస్తూనే ఉన్నాం.. ఇలాంటి నియోజకవర్గాల సంఖ్య పెరగాలని సూచించారు. కొత్తగా ఎమ్మెల్యేలు అయిన వారు వన్ టైమ్ ఎమ్మెల్యేలుగా మిగిలిపోకూడదని మళ్లీ మళ్లీ గెలవాలని సీఎం దిశానిర్దేశం చేవారు. అభివృద్ధి, సుపరిపాలన - మిగతా 2 లో

## భారత్‌లో ఎబోలా కేసులు లేవు.. కానీ!

- కేంద్రం కీలక అడ్వైజరీ
- అంతర్జాతీయ ప్రయాణికుల కోసం కేంద్ర ఆరోగ్య శాఖ మార్గదర్శకాలు
- ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించడంతో అప్రమత్తత
- ఈ వైరస్‌కు టీకాలు లేకపోవడంపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళన

ఢిల్లీ :

భారతదేశంలో ఇప్పటివరకు ఒక్క ఎబోలా కేసు కూడా నమోదు కాలేదని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. అయితే, కొన్ని ఆఫ్రికా దేశాల్లో ఈ వైరస్ వ్యాప్తి తీవ్రమవుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ముఖ్యంగా అంతర్జాతీయ ప్రయాణికుల కోసం - మిగతా 2 లో

## రెండుగా విడిపోయిన యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్

- గుత్తి స్టేషన్‌లో విడిపోయిన యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ బోగీలు
- లోకో పైలట్ అప్రమత్తతతో తప్పిన పెను ప్రమాదం

అమరావతి :

ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో యశ్వంత్‌పూర్-కతిహార్ ఎక్స్‌ప్రెస్‌కు పెను ప్రమాదం త్రుటిలో తప్పింది. గుత్తి రైల్వే స్టేషన్‌లో రైలు బోగీలు అకస్మాత్తుగా విడిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అయితే, లోకో పైలట్ - మిగతా 2 లో

## ఓట్ల గల్లంతుపై మీడియా దృష్టి పెట్టాలి

- తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- అర్హులైన వారి ఓట్లు గల్లంతు కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్న మల్లు భట్టి
- రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రత్యర్థులే లేరని వ్యాఖ్య
- బీజేపీ రైతు వ్యతిరేక పార్టీ అని విమర్శ

హైదరాబాద్ :

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై మీడియా ప్రత్యేక దృష్టి పెట్టాలని, అర్హులైన వారి ఓట్లు గల్లంతు కాకుండా చూసుకోవాల్సిన - మిగతా 2 లో

## ట్యాంక్ బండ్‌పై ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

- తెలంగాణ రాష్ట్ర సేన చీఫ్ కల్వకుంట్ల కవిత
- జయశంకర్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయకపోవడం విచారకరమన్న కవిత
- అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్
- డిమాండ్లను నెరవేర్చకపోతే భారీ ఉద్యమం చేస్తామని హెచ్చరిక

హైదరాబాద్ :

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి రోజైన ఆగస్టు 6వ తేదీ లోపు హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహాన్ని ప్రతిష్టించాలని తెలంగాణ రాష్ట్ర సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. - మిగతా 2 లో

## తెలంగాణ కోటి రత్నాలవీణ

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- తెలంగాణ సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం
- తెలంగాణ విజన్-2047 లక్ష్యం సాధించే దిశగా వెళ్తున్నాం
- రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం
- తెలంగాణ విజన్-2047 లక్ష్యం సాధించే దిశగా వెళ్తన్నామని వెల్లడి
- ఎదలను అద్ది ఇళ్ల బాధల నుంచి విముక్తి చేయాలని నిర్ణయించామన్న సీఎం
- పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

హైదరాబాద్ :

రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ కోటి రత్నాలవీణ అన్న రేవంత్ రెడ్డి, పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిది అన్న కాళోజీ మాటలను గుర్తు చేశారు. కాళోజీ స్ఫూర్తితో అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్ర హితం కోసం శ్రమిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ కల సాకారం చేసిన నాటి ప్రధాని మన్మోహన్, సోనియా గాంధీకి ధన్యవాదాలు తెలిపారు.సంక్షేమం, అభివృద్ధికి ఈ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం వెల్లడించారు. ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం సహించదన్న రేవంత్, ప్రభుత్వం అంటే నలుగురి - మిగతా 2 లో

# సంపాదకీయం

## ‘శైశవ గీతి’ నిండుగా..!

వ్యత్యాసాలు బాగా తగ్గించగలిగే వృద్ధే లక్ష్యం కావాలి. తేడాలు విపరీతంగా ఉన్న ప్రగతి నిరర్థకమవుతుంది, కొత్త సమస్యలకు దారితీస్తుంది. జనాభా గణాంకాలపై శాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (ఎస్ఆర్ఎస్)--2024 నివేదిక శిశు మరణాలను తగ్గించడంలో పురోగతిని నమోదు చేసింది. ఇది సంతృప్తికరమే అయినప్పటికీ సాధించిన సత్ఫలితాలు సమరీతిలో లేవన్న వాస్తవాన్ని ఉపేక్షించకూడదు.పుట్టిన పాపాయి మొదటి పుట్టిన రోజును జరుపుకోకుండానే తల్లిదండ్రులకు, ఈ లోకానికి శాశ్వతంగా దూరం కావడమే శిశు మరణం. ప్రతి 1000 సజీవ జననాలలో మొదటి సంవత్సరంలో సంభవించే మరణాలను శిశుమరణాల రేటుగా పరిగణిస్తారు. మానవ జీవన నాణ్యతకు ఇదొక ప్రధాన సూచిక. ఎందుకంటే ఒక సమాజపు జీవన ప్రమాణాలకు అది అద్దం పట్టుతుంది. శిశు మరణాల రేట్లు అధికంగా ఉండడమనేది అనేక వైఫల్యాలకు తార్కాణం. అవి సాధ్యమైనంత తక్కువగా ఉండడం, లేదా అసలు లేకపోవడమనేది అభిలషణీయమే కాదు, అనివార్య కర్తవ్యం కూడా. ప్రామాణిక ఆరోగ్య భద్రతా సదుపాయాలు; ప్రసవ పూర్వం, ప్రసవ సమయంలోను, ఆ తరువాత తల్లికి, నవజాత (మొదటి నెల రోజుల పాటు) శిశువుకు అందించే వైద్య సంరక్షణ; తల్లికి, బిడ్డకు పోషకాహార లభ్యత, పారిశుద్ధ్యం, పేద కుటుంబాల మహిళలకు ఆర్థిక, సామాజిక మద్దతు మొదలైనవాటికి శిశు మరణాల రేటు తగ్గింపులో నిర్ణయాత్మక పాత్ర ఉన్నది. ఈ కారణంగానే శిశు మరణాల రేటును మానవ జీవననాణ్యతకు ఒక గీటురాయిగా పరిగణిస్తున్నారు.శిశు మరణాల రేటు తగ్గుదల సమాజాల పురోగతికి నిదర్శనంగా ఉన్నది. పారిశ్రామిక విప్లవానికి పూర్వం ప్రపంచవ్యాప్తంగా అన్ని సమాజాలలోను శిశు మరణాల రేటు చాలా అత్యధికంగా ఉన్నదనేది ఒక క్రూర వాస్తవం. యూరోప్‌లో వైజ్ఞానిక పరిశోధనలు శిశు మరణాల తగ్గుదలకు ఇతోధిక దోహదం చేశాయి. అయినప్పటికీ 1850 నాటికి కూడా యూరోప్, అమెరికాలో శిశు మరణాల రేటు వందల సంఖ్యలో ఉండేది. ఆ తరువాతనే వాటి తగ్గుదలలో శీఘ్ర పురోగతి సంభవించి, ఇప్పుడు ఆ రేటు 5, అంతకంటే తక్కువగా ఉండడం సాధ్యమయింది. ఆ సంపన్న సమాజాలలోని ఈ అల్ప శిశుమరణాల రేటులో సైతం అక్కడి ఆర్థిక అసమానతలు ప్రతిబింబిస్తున్నాయనేది విస్మరించలేని వాస్తవం. మరి స్వతంత్ర భారతదేశంలో శిశు మరణాల తగ్గుదల అంత వేగవంతంగా లేకపోవడంలో ఆశ్చర్యం లేదు.ఐదున్నర దశాబ్దాల క్రితం కూడా మన దేశంలో శిశు మరణాల రేటు (ప్రతి 1000 సజీవ జననాలకు) 129గా ఉండేది. ఇది ఇప్పుడు అంటే 2024 సంవత్సరం నాటికి 24కి తగ్గిందని ఎస్ఆర్ఎస్ తాజా నివేదిక వెల్లడించింది. 2014--19 సంవత్సరాల మధ్య 39గా ఉన్న ఈ రేటు ఐదేళ్లలో 24కి తగ్గడం చెప్పుకోదగిన శుభ పరిణామమే, సందేహం లేదు. ప్రజారోగ్య పరిస్థితులను మెరుగుపరిచేందుకు ప్రభుత్వాలు దశాబ్దాలుగా చేస్తున్న భారీ వ్యయాల కారణంగానే ఈ పురోగతి ఫలించింది. అయితే శిశు మరణాల తగ్గుదలలో రాష్ట్రాల వారీగా, ప్రాంతాల వారీగా అంతరాలు ఉన్నాయి. కేరళలో 8కి, తమిళనాడు, ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్‌లో 11కు అవి తగ్గిపోయాయి. ఈ సంతృప్తికర పరిస్థితికి విరుద్ధంగా ఛత్తీస్‌గఢ్‌లో 36గా, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లో 35 చొప్పున శిశుమరణాల రేటు నమోదయింది. గ్రామీణ పట్టణ ప్రాంతాల మధ్య కూడా ఇటువంటి తేడా స్పష్టంగా కనిపిస్తోంది. 2024 గణాంకాల ప్రకారం ప్రతి 1000 సజీవ జనాలకు గ్రామీణ సీమలలో 27, పట్టణ ప్రాంతాలలో 17 మరణాలు సంభవిస్తున్నాయి. ఈ వ్యత్యాసాలు సూచిస్తున్నదేమిటి? మన ప్రజల, ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల పేదల జీవన నాణ్యతను మెరుగుపరిచేందుకు మరింత దూరం ప్రయాణించవలసి ఉందనే కాదూ? తల్లీ బిడ్డల శ్రేయస్సుకు ఉద్దేశించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్యక్రమాలను మరింత చిత్తశుద్ధితో అమలుపరచినప్పుడు మాత్రమే ఆ వ్యత్యాసాలు తొలగిపోతాయి.పాపాయిలు ఆరోగ్యకరమైన వ్యక్తులుగా ఎదిగేందుకు పుట్టిన మొదటి సంవత్సరంలో అందుకు దృఢమైన పునాది వేసేందుకు కూడా ప్రాధాన్యమివ్వాలి. శిశు మరణాల తగ్గింపు కృషి కొనసాగింపుగానే కాకుండా అందులో భాగంగా కూడా ఇది జరగాలి. పుట్టిన ప్రతి బిడ్డ మనుగడలో శ్రీశ్రీ ‘శైశవ గీతి’ నిండుగా ప్రతిఫలించడమే సార్థకమైన పాపాయి ప్రగతి అవుతుంది.

## రెండుగా విడిపోయిన యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్

**మొదటిపేజీ తరువాయి -** అప్రమత్తంగా వ్యవహరించడంతో పెను ముప్పు తప్పి అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది.యశ్వంత్‌పూర్ నుంచి కతిహార్ వెళుతున్న ఎక్స్‌ప్రెస్ రైలు గుత్తి స్టేషన్‌లోని ఒకటో నంబర్ ప్లాట్‌ఫామ్‌పైకి వస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. రైలులోని ఎస్6, ఎస్7 కోచ్‌ల మధ్య ఉన్న జాయింట్ కప్లింగ్ ఊడిపోవడంతో వెనుక ఉన్న బోగీలు రైలు నుంచి విడిపోయాయి. దీన్ని వెంటనే గమనించిన లోకో పైలట్, వేగాన్ని నియంత్రిస్తూ చాకచక్యంగా బ్రేకులు వేశారు. దీంతో విడిపోయిన బోగీలు నెమ్మదిగా వచ్చి ముందున్న రైలును తాకడంతో పెను ప్రమాదం జరగలేదు.ఈ ఘటనలో ప్రయాణికులెవరికీ ఎలాంటి గాయాలు కాలేదని రైల్వే అధికారులు స్పష్టం చేశారు. రైల్వే సిబ్బంది వెంటనే విడిపోయిన బోగీలను తిరిగి జత చేసి, పూర్తిస్థాయిలో భద్రతా తనిఖీలు నిర్వహించారు. అనంతరం రైలు సుమారు 30 నిమిషాల ఆలస్యంగా గమ్యస్థానానికి బయలుదేరి వెళ్లింది. సాంకేతిక కారణాల వల్లే కప్లింగ్ విడిపోయి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. సిబ్బంది సత్వర స్పందనతో ప్రయాణికులు సురక్షితంగా బయటపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## నేపాల్ ప్రధాని వ్యాఖ్యలపై భారత్ ఘాటు స్పందన

**మొదటిపేజీ తరువాయి -** యూకే ప్రభుత్వంతో కూడా మాట్లాడామని చెప్పారు. యూకే ప్రభుత్వం కూడా దీనిపై దృష్టిసారించాలని కోరుకుంటున్నామని, ఎందుకంటే, భారత్ ను బ్రిటీషర్లు పరిపాలించిన చరిత్రతో ఈ సమస్యకు సంబంధం ఉందని వివరించారు. అంతేకాకుండా, భారత్ తమ భూభాగంలోకి చొరబడినట్లే, నేపాల్ కూడా కొన్ని ప్రాంతాల్లో భారత భూభాగాలను ఆక్రమించుకుందని ఆయన వ్యాఖ్యానించారు.ఈ వ్యాఖ్యలు నేపాల్ పార్లమెంటులో తీవ్ర దుమారం రేపాయి. ప్రభుత్వ వైఖరిని బలహీనపరిచారంటూ ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేశాయి. దీంతో నేపాల్ విదేశాంగ శాఖ వెంటనే రంగంలోకి దిగి వివరణ ఇచ్చింది. ప్రధాని వ్యాఖ్యలు సరిహద్దులోని ‘దస్‌గజ’ (నో-మ్యాన్స్ ల్యాండ్) ప్రాంతంలో ఇరు దేశాల పౌరుల భూ వినియోగానికి సంబంధించినవని, అధికారిక ప్రాదేశిక వాదనలకు కాదని పేర్కొంది. లిపులేఖ్, కాలాపానీ, లింపియాధురా విషయంలో తమ అధికారిక వైఖరిలో ఎలాంటి మార్పు లేదని, ద్వైపాక్షిక చర్చల ద్వారానే సమస్యను పరిష్కరించుకుంటామని స్పష్టం చేసింది.1816 నాటి సుగౌలీ ఒప్పందం ప్రకారం కాలాపానీ, లిపులేఖ్, లింపియాధురా తమవేనని నేపాల్ వాదిస్తుండగా, ఆ ప్రాంతాలు ఉత్తరాఖండ్‌లో భాగమని భారత్ పేర్కొంటోంది. తాజాగా నేపాల్ ప్రధాని వ్యాఖ్యలపై స్పందించిన భారత్, ఏ దేశం మధ్యవర్తిత్వాన్నయినా తిరస్కరిస్తూ, ఇది కేవలం రెండు దేశాల మధ్య పరిష్కారం కావాల్సిన అంశమని తేల్చిచెప్పింది.

## ఓట్ల గల్లంతుపై మీడియా దృష్టి పెట్టాలి

**మొదటిపేజీ తరువాయి -** బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఈ ‘ఎస్ఐఆర్ మ్యాపింగ్’ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని ఆయన కోరారు. సచివాలయంలో జరిగిన తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల అనంతరం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాలపై ఆయన కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అసలు ప్రత్యర్థులే లేరని భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ తీరును తప్పుబడుతూ.. “భారతీయ జనతా పార్టీ పక్కా రైతు వ్యతిరేక పార్టీ” అని ఆయన దుయ్యబట్టారు. ప్రజల కోసం నిరంతరం పనిచేసే ప్రభుత్వాలకు, పార్టీలకు ప్రత్యేకంగా ప్రచారం అవసరం లేదని.. తాము చేసిన పనులే మాట్లాడతాయని చెప్పారు. ఇప్పటికే జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన సత్తా ఏంటో నిరూపించుకుందని ఆయన గుర్తుచేశారు. ఇదే క్రమంలో అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం త్వరలోనే ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకుంటుందని భట్టి విక్రమార్క వెల్లడించారు.

## వన్‌టైమ్ ఎమ్మెల్యేలుగా మిగిలిపోకూడదు మళ్లీ గెలవాలి

**మొదటిపేజీ తరువాయి -** ద్వారానే ఓట్లు పడతాయన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చి మొదటి సంతకం పెట్టి మెగా డీఎస్సీ నిర్వహించామని సీఎం గుర్తుచేశారు. మెగా డీఎస్సీ జరగకూడదని 241 కేసులు వేసి అడ్డుకున్నారని, కానీ వాటిని ఎదుర్కొని అత్యంత పారదర్శకంగా డీఎస్సీ నిర్వహించి నియామకాలు పూర్తి చేశామన్నారు. పారదర్శకంగా నిర్వహించిన డీఎస్సీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. గట్టిగా కౌంటర్లు ఇస్తే ఇప్పుడు తోకముడిచారని అన్నారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని టీడీపీ ఎమ్మెల్యేలకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. జనసేన, భాజపాతో కలిసి సమన్వయం చేసుకొని ‘సర్’ని పర్యవేక్షించాలన్నారు. టీడీపీ ప్రధాన పార్టీగా ఉన్నందున పూర్తి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ‘సర్’పై తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలకు చంద్రబాబు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ తరగతులకు హాజరుకాని నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.“రాష్ట్రంలో 2002 తర్వాత ఓటర్ల జాబితా సవరణ జరుగుతోంది. మన ఓట్లు తీసేసి వాళ్ల ఓట్లు పెట్టేలా కుట్రలకు గొడ్డలి పార్టీ వెనుకాడదు. ‘సర్’ సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. మాకేం సంబంధం లేదన్నట్లుగా ఎంపీలు ఉంటే సరికాదు. జులై 14 లోపు ఓట్లు ఉండేలా చూసుకోకపోతే ఇబ్బందులు ఎదురవుతాయి. పార్టీ ఉంటేనే ప్రభుత్వం వస్తుందనే బాధ్యతతో ప్రతి ఒక్కరూ పని చేయాలి. పవర్ ఆఫ్ సైకిల్ చాటేందుకు నెలలో కొన్ని రోజులు సైకిల్‌పై వెళ్తా. సైకిల్ పవర్ చూపించేందుకు ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ సైకిల్ వాడండి. దీని వల్ల ఖర్చు సున్నా, ఆరోగ్యానికి ఆరోగ్యం. ఎలక్ట్రిక్ సైకిల్‌పై వీలైనన్ని ఎక్కువ ఇళ్లకు తిరుగుదాం. ఈ నెల 4న ఎన్డీయే సమావేశం తర్వాత భవిష్యత్ కార్యాచరణ చేపడతాం. 2024లో కూటమికి వచ్చిన ఓట్ల కంటే వచ్చే ఎన్నికల్లో పెరగాలి. ప్రతి బుధవారం పార్టీ క్యాలెండర్ తప్పనిసరిగా అమలు కావాలి” అని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## నాకు ఆంధ్రాలోనే ముఖ్యమంత్రి అయ్యే దిక్కులేదు

**మొదటిపేజీ తరువాయి -** మేమేమైనా తెలంగాణలో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అవుతాడని అడుగుతున్నామా? ఆంధ్రాలోనే దిక్కులేని నాకు అక్కడ ఆశ ఎందుకు ఉంటుంది?నిజానికి వాళ్లకున్న భయమల్లా ఒక్కటే. జనసేన వస్తే ప్రజలను చైతన్యవంతుల్ని చేస్తుందనే భయం. సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తుందనే భయం. కేవలం 2000 మందితో సభ పెట్టుకుంటామంటే కూడా పర్మిషన్ ఇవ్వకపోతే మేం ఏం చేయాలి? దుర్మార్గాలు చేయమంటారా? నేను అమిత్ షా గారి గురించి మాట్లాడితే, దానికి ప్రాంతీయత, కులం రంగులు పులిమి నన్ను అవమానిస్తారా? మీ ఇష్టానికి మీరు మాట్లాడితే, కనీసం బాధపడే హక్కు కూడా మాకు లేదా? మేం ఇంకా “బాంచన్ దొర, నీ కాళ్లు మొక్కుతా” అని బతకాలా? పీకలు కోసుకుంటాం కానీ అలాంటి భయంతో బతకలేం.తెలంగాణలో ఆంధ్ర కాంట్రాక్టర్లు, ఆంధ్రాలో తెలంగాణ కాంట్రాక్టర్లు బాగున్నారు. వాళ్ల వ్యాపారాలు, అధికారాలు అన్నీ బాగున్నాయి. మధ్యలో నాలాంటి వాడిని మాట్లాడనివ్వకుండా చేసి, ప్రజలను బేవకూఫ్‌లను చేస్తున్నారు. ఇది తెలంగాణ ప్రజలు గమనించాలి. నిజంగా నేను తెలంగాణకు రావొద్దని మీరు అనుకుంటే, అసెంబ్లీలో తీర్మానం పెట్టండి. పవన్ కళ్యాణ్ ఇక్కడ అడుగుపెట్టకూడదని తీర్మానం చేయండి. ఎలా చేస్తారో నేను కూడా చూస్తా.తెలంగాణ ఉద్యమంలో 1200 మందికి పైగా యువత ప్రాణాలు అర్పించారు. వాళ్లంటే నాకు ఎంతో గౌరవం. తెలంగాణ అంటే నాకు ప్రాణం. కానీ మీరు నా ప్రేమనే శంకిస్తున్నారు. అందుకే, ఇప్పటిదాకా తీసుకోని నిర్ణయం ఇప్పుడు తీసుకుంటున్నా. తెలంగాణలో జనసేన ఉంటుంది. మేం పోటీ చేస్తాం. నేనే స్వయంగా తిరుగుతా. ప్రతి సమస్యపై మాట్లాడుతాం. ప్రతి అన్యాయాన్ని ఎదుర్కొంటాం. తెలంగాణ భారతదేశంలో అంతర్భాగం అని మర్చిపోకండి. బెదిరిస్తే భయపడటానికి మేం సిద్ధంగా లేము. దశాబ్దాలుగా భరించాం, ఇక చరమగీతం పాడతాం. విచిత్రం ఏంటంటే, ఒకప్పుడు తెలంగాణను వ్యతిరేకించిన వాళ్లే ఈరోజు అక్కడ పదవుల్లో కూర్చున్నారు” అని ఘాటుగా విమర్శించారు.తెలంగాణ ఉద్యమం ఊపందుకోక ముందు నుంచే తనకు ఇక్కడి సంస్కృతి, పోరాట స్ఫూర్తి అంటే ఎంతో ఇష్టమని, దానిని తన సినిమాల్లోనూ చూపించానని గుర్తుచేశారు. కొందరు నాయకులు తనను భౌతికంగా అడ్డుకుంటామని, దాడులు చేస్తామని బెదిరిస్తున్నారని, అలాంటి బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని పవన్ హెచ్చరించారు. చావుకు సిద్ధపడే పార్టీ పెట్టానని అన్నారు.ప్రాంతీయ విద్వేషాలు దేశ సమగ్రతకు ఉగ్రవాదం కంటే ప్రమాదకరమని పవన్ ఆందోళన వ్యక్తం చేశారు. “ఉపాధి లేకపోతే, పరిశ్రమలు రాకపోతే దానికి ఆంధ్రోళ్లే కారణం అన్నట్టు మాట్లాడటం సరికాదు. నాయకుల మధ్య ఉండే విభేదాలను ప్రజలకు అంటించవద్దు” అని హితవు పలికారు.

## మెగాసిటీగా మారేలా రాజమహేంద్రవరం అభివృద్ధి పనులు

**మొదటిపేజీ తరువాయి -** పనులు చేపట్టేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ సీఎం ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణ, శానిటేషన్, తాగునీరు, భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇటీవల క్షేత్రస్థాయిలో పర్యటించి చేసిన సూచనల్ని పరిగణనలోకి తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. పుష్కరాల నిర్వహణతో పాటు రాజమహేంద్రవరం ఒక మెగాసిటీగా అభివృద్ధి అయ్యేలా పనులు చేపట్టాలని సూచించారు. కేవలం పుష్కరాలకు మాత్రమే పనులు పరిమితం చేయకుండా ప్రస్తుతం కల్పిస్తోన్న మౌలిక వసతులు గోదావరి పరివాహక ప్రాంతానికి ఆస్తిగా మారాలన్నారు. పోలవరం, ఏలూరు, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో పుష్కరాల పనులు చేపట్టాలన్నారు.రాజమహేంద్రవరం, నర్సాపురం సహా వివిధ ప్రాంతాల్లో మున్సిపల్ శాఖ పరిధిలో రూ. 1,974 కోట్ల వ్యయంతో 1,660 పనులు జరుగుతున్నట్లు వెల్లడించారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో రూ. 1,080 కోట్ల విలువైన 1140 పనులు జరుగుతున్నట్లు చెప్పారు. ‘ అఖండ గోదావరి అభివృద్ధి ప్రాజెక్టుపై మంత్రుల కమిటీతో పాటు వివిధ శాఖల అధికారులతో చర్చించారు. 2027 గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. గత పుష్కరాల్లో ఒక్క రోజులో అత్యధికంగా 58.26 లక్షల మంది భక్తుల పుష్కర స్నానం చేశారని ఈ సారి ఒక్కరోజులో 1 కోటి మంది పుణ్య స్నానాలు ఆచరిస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు.

## భారత్‌లో ఎబోలా కేసులు లేవు.. కానీ!

**మొదటిపేజీ తరువాయి -** మార్గదర్శకాలను జారీ చేసింది.గత 21 రోజుల్లో ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వచ్చిన వారు లేదా ఆ దేశాల మీదుగా ప్రయాణించిన వారు తమ ఆరోగ్యాన్ని స్వయంగా పర్యవేక్షించుకోవాలని సూచించింది. ఎబోలా ప్రభావిత దేశాల్లో ప్రయాణించినవారు స్వీయ నిర్బంధంలోకి వెళ్ళాలని సూచించింది.జ్వరం, తీవ్రమైన బలహీనత, కండరాల నొప్పి, తలనొప్పి, గొంతునొప్పి, వాంతులు, విరేచనాలు, దద్దుర్లు లేదా కారణం లేకుండా రక్తస్రావం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరింది. ముందస్తు సమాచారంతో మీ ప్రాణాలను కాపాడుకోవడంతోపాటు వ్యాధి వ్యాప్తిని కూడా నిరోధించవచ్చని తెలిపింది. అధికారుల సాయం కోసం హెల్ప్ లైన్ నెంబర్ 1075కు కాల్ చేయాలని సూచించింది.డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో (డీఆర్‌సీ), ఉగాండా, దక్షిణ సూడాన్‌లలో కొత్త రకం ఎబోలా వైరస్ వ్యాప్తి చెందుతోంది. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) మే 17న దీనిని ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా ప్రకటించింది. ఈ ప్రత్యేక వైరస్‌కు ప్రస్తుతం ఆమోదిత టీకాలు లేదా నిర్దిష్ట చికిత్సలు అందుబాటులో లేకపోవడం ప్రపంచవ్యాప్తంగా ఆందోళన పెంచుతోంది.ఈ పరిస్థితుల దృష్ట్యా భారత ప్రభుత్వం పలు ముందుజాగ్రత్త చర్యలు చేపట్టింది. డీఆర్‌సీ, ఉగాండా, దక్షిణ సూడాన్‌లకు అనవసర ప్రయాణాలు మానుకోవాలని పౌరులకు సూచించింది. విమానాశ్రయాలు, ఓడరేవుల్లో ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికుల స్క్రీనింగ్‌ను కట్టుదిట్టం చేసింది. వ్యాధి లక్షణాలు ఉన్నవారు ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్‌కు ముందే ఎయిర్‌పోర్ట్ ఆరోగ్య అధికారులకు తప్పనిసరిగా రిపోర్ట్ చేయాలని ఆదేశించింది.ప్రధాని నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా పరిస్థితిని సమీక్షించినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతానికి దేశంలో ఎలాంటి కేసులు లేనప్పటికీ, అంతర్జాతీయ సంస్థలతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నట్లు ఆరోగ్య శాఖ వర్గాలు స్పష్టం చేశాయి.

## ప్రపంచంలో అతి పెద్ద పాము ఇదే!

**మొదటిపేజీ తరువాయి -** ప్రపంచంలోనే అత్యంత బరువైన పాముగా పేరుగాంచిన గ్రీన్ అనకొండ, అమెజాన్ వర్షాధార అడవుల్లో కేవలం ఒక జీవి మాత్రమే కాదు. అక్కడి ఆదివాసీ గిరిజన తెగలకు అదొక సృష్టికి మూలం, ఆరాధ్య దైవం, సంరక్షకుడు. శాస్త్రవేత్తలకు జీవ వైవిధ్య అద్భుతంగా కనిపించే ఈ భారీ సర్పం, స్థానిక సంస్కృతిలో ఆధ్యాత్మిక శక్తికి ప్రతీకగా నిలుస్తోంది.గ్రీన్ అనకొండ దాదాపు 30 అడుగుల పొడవు పెరిగి, సుమారు 250 కిలోల వరకు బరువు తూగుతుంది. బ్రెజిల్, పెరూ, కొలంబియా వంటి దేశాల్లోని నెమ్మదిగా ప్రవహించే నదులు, చిత్తడి నేలల్లో ఇది నివసిస్తుంది. విషపూరితం కానప్పటికీ, తన భారీ శరీరంతో మనుషులను, జింకలు, మొసళ్లు వంటి ప్రాణులను సైతం చుట్టేసి ఊపిరాడకుండా చేసి చంపి ఆహారంగా తీసుకుంటుంది. అమెజాన్‌లోని అనేక గిరిజన తెగలకు, అనకొండ అమెజాన్ నదికి జీవ రూపం. కొలంబియాలోని కొన్ని తెగల నమ్మకం ప్రకారం, ఒకప్పటి అనకొండ పడవే తొలి మానవులను నది వెంట మోసుకొచ్చి, వారికి భాషలు, సంప్రదాయాలు అందించిందని వారి పురాణ గాథలు చెబుతున్నాయి. బ్రెజిల్‌లోని దేశానా, తుకానో ప్రజలు దీనిని ‘ఫాదర్ ఆఫ్ గ్రాండ్ ఫాదర్’గా భావిస్తారు. పెరూలోని ఆదివాసులు దీనిని ‘యకుమామ’ (జలమాత)గా పిలుస్తూ, అడవిని కాపాడే దేవతగా కొలుస్తారు. అడవిని, పర్యావరణాన్ని గౌరవించని వారికి ఈ సర్పం గుణపాఠం చెబుతుందని నమ్ముతారు. ఈ నమ్మకాలు వారి సామాజిక కట్టుబాట్లను, పర్యావరణ పరిరక్షణ నియమాలను బలోపేతం చేస్తున్నాయి.ప్రస్తుతం అడవుల నరికివేత, కాలుష్యం కారణంగా అనకొండల మనుగడకు ముప్పు ఏర్పడు తోంది. ఐయూసీఎన్ దీనిని ఆందోళన అవసరంలేని జాబితాలో చేర్చినప్పటికీ, వాటి ఆవాసాలను కాపాడుకోవాల్సిన అవసరాన్ని పర్యావరణవేత్తలు నొక్కి చెబుతున్నారు. అమెజాన్ జీవవైవిధ్యం, అక్కడి సాంస్కృతిక వారసత్వం ఒకదానితో ఒకటి ఎలా ముడిపడి ఉన్నాయో చెప్పడానికి అనకొండ ఉదాహ రణగా నిలుస్తోంది. శాస్త్రీయంగా చూస్తే, గ్రీన్ అనకొండ విషరహితమైనది. నీటిలో నెమ్మదిగా కదులుతూ చేపలు, జింకలు, మొసళ్ల వంటి పెద్ద జంతువులను సైతం చుట్టేసి చంపి ఆహారంగా తీసుకుంటుంది. ఆడ అనకొండలు మగవాటి కంటే గణనీయంగా పెద్దవిగా ఉంటాయి. 2024లో ఈక్వెడార్‌లో జన్యుపరంగా భిన్నమైన ‘నార్తర్న్ గ్రీన్ అనకొండ’ను కనుగొనడం ఈ జాతి ప్రాముఖ్యతను మరింత తెలియజేసింది. మొత్తంమీద, ఈ భారీ సర్పం అమెజాన్ జీవావరణ సమతుల్యతకు, సాంస్కృతిక వారసత్వానికి ఒక ప్రతీకగా నిలుస్తోంది.

## తెలంగాణ కోటి రత్నాలవీణ

**మొదటిపేజీ తరువాయి -** చేతిలో ఉండే పెత్తనం కాదని స్పష్టం చేశారు. తమది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వమన్న సీఎం, గత 30 నెలల్లో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో విజయవంతం అయ్యామన్నారు. తెలంగాణ విజన్-2047 లక్ష్యం సాధించే దిశగా వెళ్తున్నామని స్పష్టం చేశారు. రైతులను వ్యవసాయ పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పేలా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఒకేసారి రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేశామని సీఎం తెలిపారు. తొలి ఏడాదిలోనే రైతుల ఖాతాల్లో రూ.22 వేల కోట్లు జమ చేసినట్లు చెప్పారు. రైతుల పంటలు చివరి గింజ వరకు కొనేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బు రూ.11,300 కోట్లు జమ చేశామని తెలిపారు.సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం తెలిపారు. జలయజ్ఞంలో చేపట్టిన ప్రాజెక్టులు పదేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి మళ్లీ కృషి చేస్తున్నామని చెప్పారు. రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిందని సీఎం ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రణాళికలు వేస్తున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళా సంఘాలకు రూ.60 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు ఇచ్చామని చెప్పారు. తెలంగాణ మహిళ దేశ పారిశ్రామికరంగంలో కీలకంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు రూ.10 వేల కోట్లు ఆదా చేసుకున్నారన్న ముఖ్యమంత్రి, 53.90 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తుచేశారు.న్యాయపరమైన సమస్యలు లేకుండా ఉద్యోగాలు భర్తీ చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అత్యంత పారదర్శకంగా 67 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. ఈ నెలలోనే టీజీపీఎస్సీ ద్వారా మరిన్ని నోటిఫికేషన్లు వస్తాయన్నారు. ఇందులో ఇంజినీరింగ్, పీసీబీ, అటవీ శాఖ, టౌన్ ప్లానింగ్, విద్యాశాఖలో ఉద్యోగాల నోటిఫికేషన్లు రానున్నట్లు వివరించారు. ఉద్యోగాల నోటిఫికేషన్ల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని హామీ ఇచ్చారు.పేదలకు సొంతిళ్లు సాకారం అనేది మాటల్లో చెప్పలేనిదని సీఎం అన్నారు. అద్దె ఇళ్ల బాధల నుంచి పేదలను విముక్తి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. 13 నెలల కాలంలో 1.25 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించామని వివరించారు. పేదల ఇళ్ల కోసం రూ.22 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనూ 3.50 లక్షల ఇళ్లను మంజూరు చేశామన్నారు. ఈసారి క్యూర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని చెప్పారు. పేదలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్‌కార్డులను ఇచ్చామని వెల్లడించారు.“రెండున్నరేళ్లలో ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేర్చడంలో విజయం సాధించాం. రాష్ట్రంలో రైతుల్ని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నాం. గత ప్రభుత్వం లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయింది. మరమ్మతులు చేయించే భారం ప్రభుత్వంపై పడింది. ఉద్యోగాల భర్తీ ప్రక్రియను విజయవంతంగా చేపట్టాం. రికార్డు సమయంలో 67,763 పోస్టులను భర్తీ చేశాం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ద్వారా విద్యా వ్యవస్థ మరి బలోపేతం కానుంది. పేదలను అద్దె బాధలనుంచి విముక్తి చేయాలన్న నిర్ణయం తీసుకున్నామన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.

## ట్యాంక్ బండ్‌పై ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

**మొదటిపేజీ తరువాయి -** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటై 12 ఏళ్లు పూర్తయినప్పటికీ, స్వరాష్ట్ర ఉద్యమానికి సిద్ధాంతపరమైన వెన్నెముకగా నిలిచిన జయశంకర్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ప్రభుత్వం ఇప్పటివరకు ఏర్పాటు చేయకపోవడం తీవ్ర విచారకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఒకవేళ ప్రభుత్వం ఆగస్టు 6 లోపు విగ్రహాన్ని ఏర్పాటు చేయడంలో విఫలమైతే, కనీసం తమ పార్టీకైనా అనుమతి ఇవ్వాలని, తామే స్వయంగా ఆ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆమె స్పష్టం చేశారు. అలాగే తెలంగాణ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూనే, స్వరాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు, ఉద్యమకారులకు ఆమె ఘన నివాళులర్పించారు.తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సరైన గుర్తింపు, గౌరవం దక్కాలని ఆమె కోరారు. అలాగే జూలై 2వ తేదీ లోపు అమరవీరుల కుటుంబాలకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ డిమాండ్లను నెరవేర్చకపోతే, తమ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ భగాయత్ వేదికగా ఒక భారీ ఉద్యమాన్ని ప్రారంభిస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా, పెద్ద ఎత్తున వంటా-వార్పు నిరసన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామని తెలిపారు. అమరవీరుల త్యాగాలను మరవకుండా ఉద్యమ స్ఫూర్తికి అనుగుణంగా పాలన సాగించాలని హితవు పలికారు.

# కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమరశంఖం

**గుణదల కొండ ప్రాంత ప్రజల తాగునీటి హక్కుల రక్షణకై నీళ్ల గోతిలో దిగి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ ధర్నా**

**విజయవాడ, ఆంధ్రజననాడు, జూన్ 02:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సమస్యలను గాలికొదిలేసిందని, ముఖ్యంగా తూర్పు నియోజకవర్గంలోని గుణదల కొండ ప్రాంత ప్రజల పట్ల సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తోందని ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త దేవినేని అవినాష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సెంట్రల్ నియోజకవర్గంలోని గద్దెవారి పొలాల పరిధిలో ఉన్న అపార్ట్‌మెంట్లు, భారీ కమర్షియల్ భవనాల ప్రయోజనాల కోసం గుణదల కొండ ప్రాంతానికి చెందాల్సిన తాగునీటిని దొంగిలించి తరలించేందుకు కూటమి ప్రభుత్వం నాయకులు, స్థానిక ఎమ్మెల్యే యత్నించడాన్ని నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కొండ ప్రాంత ప్రజలతో కలిసి భారీ పోరాటానికి దిగారు. మంచి నీటిని దొంగిలిస్తున్న కూటమి ప్రభుత్వంగత ఐదేళ్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో గుణదల కొండ ప్రాంతంలో దశాబ్దాలుగా ఉన్న తాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించామని అవినాష్ పేర్కొన్నారు. ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీటి సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా అనేక చర్యలు చేపట్టామని తెలిపారు. అయితే నేడు కూటమి ప్రభుత్వం ప్రజలకు అందుతున్న నీటిని సైతం దొంగిలించి, అక్రమంగా గద్దెవారి పొలాలకు తరలిస్తుంటే స్థానిక ఎమ్మెల్యే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యేకు కేవలం షో రాజకీయాలు, అబద్ధపు ప్రచారాలు, కుల రాజకీయాలు చేయడంపైనే ఆసక్తి ఉందని, ప్రజల సమస్యల పరిష్కారంపై శ్రద్ధ లేదని మండిపడ్డారు. పోలీసుల కాపలాతో 'రెడ్ బుక్ రాజ్యాంగం'గత రెండు రోజులుగా గుణదల కొండ ప్రాంత ప్రజలు తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే, అధికారులను ప్రశ్నించి సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యతను స్థానిక ప్రజాప్రతినిధులు పూర్తిగా విస్మరించారని అవినాష్ విమర్శించారు. కేవలం షో మాస్టర్ల మాదిరిగా తిరగడం తప్ప ప్రజల బాధలను పట్టించుకునే నాథుడే లేడని అన్నారు. తమ హక్కుల కోసం, తాగునీటి కోసం ప్రజలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శాంతియుతంగా పోరాటం చేస్తుంటే, కూటమి ప్రభుత్వం పోలీసులను కాపలా పెట్టి 'రెడ్ బుక్ రాజ్యాంగం' అమలు చేస్తూ బెదిరింపులకు దిగడం అత్యంత దారుణమని పేర్కొన్నారు. ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేస్తామని, అరెస్టులు చేస్తామని భయపెట్టే ప్రయత్నాలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటానికి దిగివచ్చిన అధికారులు -- రాతపూర్వక హామీగంగిరెద్దుల దిబ్బ, విజయనగర్ కాలనీ, క్రీస్తురాజపురం నుంచి చుట్టుగుంట సెంటర్ వరకు ఉన్న గుణదల కొండ ప్రాంతమంతా నీటి సమస్యతో అల్లాడిపోతున్న నేపథ్యంలో దేవినేని అవినాష్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెనుకడుగు వేయకుండా నీళ్ల గోతిలో దిగి సుదీర్ఘ నిరసన చేపట్టారు. దీంతో అధికారులు స్పందించి గుణదల కొండ ప్రాంత ప్రజలకు ఎటువంటి తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని, నీటి తరలింపును అడ్డుకుంటామని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ (వీఎంసీ) ఎస్ఈ ద్వారా రాతపూర్వక హామీ పత్రాన్ని అందజేశారు. అధికారులకు తుది హెచ్చరికతో సందర్భంగా దేవినేని అవినాష్ మాట్లాడుతూ, అధికారులు రాతపూర్వకంగా ఇచ్చిన హామీ ప్రకారం కొండ ప్రాంత ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకూడదని స్పష్టం చేశారు. "మా ప్రాంత ప్రజలకు ఏ చిన్న ఇబ్బంది వచ్చినా, తాగునీటి సమస్య తలెత్తినా గతంలో కంటే తీవ్రస్థాయిలో, నేరుగా మున్సిపల్ కమిషనర్ కార్యాలయం ఎదుట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా చేపడతాం" అని హెచ్చరించారు. ఈ విజయం పూర్తిగా గుణదల కొండ ప్రాంత ప్రజలదేనని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల పోరాట పటిమకు దక్కిన విజయమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా తూర్పు నియోజకవర్గ ప్రజలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పార్టీ శ్రేణులు స్పష్టం చేశాయి. ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ మాజీ కార్పొరేటర్ అంబడిపూడి నిర్మలాకుమారి మరియు డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలు ప్రజలకూ.. 'కూటమి వెన్నుపోటు'!

**రెండేళ్లలో కూటమి ప్రభుత్వం చేసింది శూన్యం**

**ఎక్కడ చూసినా అవినీతి, అక్రమాలు, భూదందాలు దౌర్జన్యాలు**

**పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టికరణ**

**"వెన్నుపోటుకు రెండేళ్లు" పోస్టర్ ను పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించిన అనంత, నరేష్ కుమార్ రెడ్డి**

**'వెన్నుపోటు రెండేళ్లు' సందర్భంగా జూన్ 04వ తేదీ నుండి 12వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలు**

**అనంతపురం, ఆంధ్రజననాడు, జూన్ 02:** గత వైయస్సార్ కాంగ్రెస్ పాలన కంటే రెట్టింపు సంక్షేమాన్ని అందిస్తామంటూ ఎన్నికల సమయంలో ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలకు కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని అనంతపురం జిల్లా వైయస్సార్ సీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. మంగళవారం అనంతపురం జిల్లా కేంద్రంలోని వైయస్సార్ సీపీ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ సీపీ శ్రేణులతో కలిసి పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్ కుమార్ రెడ్డి లు "వెన్నుపోటు కు రెండేళ్లు" పోస్టర్లను ఆవిష్కరించారు. సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ తో పాటు ఇతర హామీలను అమలు చేయకుండా కేవలం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ రెండేళ్లు కాలయాపన చేసారని విమర్శించారు. అనంతపురం సహా రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, భూ ఆక్రమణలే కనిపిస్తున్నాయని మండిపడ్డారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటిని విస్మరించి ప్రజలకు వెన్నుపోటు పొడుస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పాలనకు నిరసనగా జూన్ 04వ తేదీ నుండి 12వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలియజేసారు. పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమాల్లో పాల్గొని ప్రజల్లో చైతన్యం నింపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా ఉండండి

**బూత్ లెవల్ ఏజెంట్లకు వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత సూచన**

**ఓటు హక్కు పరిరక్షణలో మీ పాత్ర అత్యంత కీలకం**

**అర్హులైన ఏ ఒక్కరి ఓటు తొలగించకుండా చూసుకోవాలి**

**అధికార పార్టీలు అక్రమాలకు పాల్పడితే సమిష్టిగా అడ్డుకోవాలి**

**వైసీపీ జిల్లా కార్యాలయంలో బీఎల్ఏలకు అవగాహన సదస్సు**

**సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించిన ఎస్ఐఆర్ కో ఆర్డినేటర్ గోపీనాథ్**

**అనంతపురం, ఆంధ్రజననాడు, జూన్ 2 :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ)కు సాంకేతిక అవగాహన ఉండాలన్నారు. మంగళవారం నగరంలోని హెచ్ఎల్‌సీ కాలనీలో ఉన్న వైసీపీ జిల్లా కార్యాలయంలో అనంతపురం అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని బీఎల్ఏలు, పార్టీ నేతలకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఎదురయ్యే పరిస్థితులను పార్టీ నియమించిన ఎస్ఐఆర్ కో ఆర్డినేటర్ గోపీనాథ్ వివరించారు. ఓటరు ధృవీకరణ విధానం, కుటుంబ లింకేజీల పరిశీలన, డ్రాఫ్ట్ ఓటరు జాబితా పరిశీలన, క్లెయిమ్స్--అభ్యంతరాల దాఖలు ప్రక్రియ తదితర అంశాలపై సుదీర్ఘంగా తెలియజేశారు. జూన్ 15వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఎస్ఐఆర్ విధానాన్ని వివరించారు. ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఉండేలా చూడటంతో పాటు, ఎలాంటి పొరపాట్లు, అక్రమాలు చోటుచేసుకోకుండా బీఎల్ఏలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. ఓటు హక్కు పరిరక్షణలో బీఎల్ఏలు కీలకం : అనంతప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ఓటు హక్కు పరిరక్షణలో బీఎల్ఏ (బూత్ లెవల్ ఏజెంట్లు)ల పాత్ర అత్యంత కీలకమని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఉపయోగించే వివిధ రకాల అప్లికేషన్ ఫారాలపై ఏజెంట్లకు పూర్తి పట్టు ఉండాలన్నారు. పార్టీ బూత్ స్థాయిలో బలంగా ఉండటం ఎన్నికల విజయానికి ఎంతో కీలకంగా మారుతుందని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగినంత కాలం ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేస్తూ ఓటర్లతో నిరంతరం సంబంధాలు కొనసాగించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటరు జాబితాలో ఉండేలా చూసుకోవాలన్నారు. డివిజన్లు, పంచాయతీ పరిధిలోని నాయకులతో బీఎల్ఏలు సమన్వయం చేసుకుని అందరూ కలిసికట్టుగా పనిచేయాలని తెలిపారు. ప్రభుత్వం తరఫున నియమితులయ్యే బీఎల్ఓలతో నిత్యం సమన్వయం చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, ఇలాంటి సమయంలో వైసీపీ మద్దతుదారులు, సానుభూతిపరుల ఓట్లు తొలగించే అవకాశాలు కూడా ఉన్నాయని తెలిపారు. బూత్ స్థాయిలో జరిగే ప్రతి పరిణామాన్ని నిశితంగా పరిశీలించాలని, ఎక్కడా నిర్లక్ష్యానికి చోటివద్దని సూచించారు. తమిళనాడు, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో ఓటర్ల తొలగింపు వివాదాస్పదమైన విషయాన్ని గుర్తు చేశారు. ఎస్ఐఆర్ జరిగే సమయంలో అధికారులపై కూడా ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని, ఎక్కడైనా సమస్యలు వస్తే తక్షణం తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయంగా పని చేయాలని తెలిపారు. అర్హత లేని వ్యక్తులు లేదా ఆ ప్రాంతంలో నివసించని వారి పేర్లు ఓటర్ల జాబితాలోకి రాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. వైసీపీ అనంతపురం నియోజకవర్గ పరిశీలకులు తిప్పేస్వామి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించి ఐడీ కార్డుల వెరిఫికేషన్ వంద శాతం పూర్తయిందని, ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఎస్ఐఆర్ ప్రక్రియ పకడ్బందీగా జరిగేలా చూడాలని సూచించారు.

# స్నేహబంధం చిరస్థాయిగా - మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన 2005-06 బ్యాచ్

**వెల్దుర్తి, ఆంధ్ర జననాడు,జూన్ 2:** కాలం ఎంత మారినా, నిజమైన స్నేహం మాత్రం ఎప్పటికీ చెదరదని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన జెడ్పీహెచ్ హైస్కూల్ 2005-06 పదో తరగతి విద్యార్థుల బ్యాచ్ మరోసారి నిరూపించింది. తమతో కలిసి చదువుకున్న స్నేహితుడు షేక్ మాభాష అకాల మరణంతో విషాదంలో ఉన్న ఆయన కుటుంబానికి ఆర్థికంగా, మానసికంగా అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకుంది. కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన షేక్ మాభాష కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల కన్నుమూశారు. ఆయన మృతి కుటుంబ సభ్యులను తీవ్ర విషాదంలోకి నెట్టివేసింది. ఈ విషయం తెలుసుకున్న ఆయనతో కలిసి చదువుకున్న 2005-06 బ్యాచ్ స్నేహితులు వెంటనే స్పందించి కుటుంబానికి చేయూత అందించాలని నిర్ణయించారు. స్నేహితులందరూ స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి రూ.25,500 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ మొత్తాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఎల్. బండ సమీర్ రెడ్డి చేతుల మీదుగా షేక్ మాభాష కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడిన క్లాస్‌మేట్స్, "షేక్ మాభాష ఎంతో స్నేహశీలి, సహృదయుడు. ఆయన మరణం మాకు వ్యక్తిగతంగా తీరని లోటు. ఆయన కుటుంబం ఒంటరిగా లేదని, భవిష్యత్తులో కూడా మా సహకారం కొనసాగుతుందని" పేర్కొన్నారు. కష్టసమయంలో స్నేహితులు చూపిన ఆత్మీయత, సహకారం గ్రామస్థుల ప్రశంసలను అందుకుంది. స్నేహితుల మధ్య ఉన్న అనుబంధం కేవలం పాఠశాల రోజులకే పరిమితం కాదని, అవసర సమయంలో ఒకరికొకరు అండగా నిలవడమే నిజమైన స్నేహమని ఈ ఘటన మరోసారి చాటి చెప్పింది. ఈ కార్యక్రమంలో వి. మద్దిలేటి, యూ. దుర్గన్న, బి. మల్లీ, కె. కేశవరాజు, ఎం. సుబ్బారాయుడు, వి. మహేష్‌తో పాటు 2005-06 బ్యాచ్‌కు చెందిన పలువురు స్నేహితులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మైనారిటీ మంత్రి ఎమ్. డి. ఫరూక్ కు వివాహ ఆహ్వాన పత్రికను అందించిన డాక్టర్ షేక్ ఇస్మాయిల్

**ఎర్రగొండపాలెం ఆంధ్ర జన నాడు జూన్ 2:** ఈనెల 11వ తారీఖున జరగబోయే వివాహ మహోత్సవ కార్యక్రమానికి ఆహ్వాన పత్రిక అందించేందుకు మంగళవారం నాడు అమరావతి లోనీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సచివాలయం లో యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో నియోజవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ కుమార్తె వివాహానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ మంత్రి మరియు న్యాయశాఖ మంత్రి ఎన్. ఎమ్. డి. ఫరూక్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల సలహాదారులు అహ్మద్ షరీఫ్, మరియు మదనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే షేక్ షాజహాన్ లను మర్యాదపూర్వకంగా కలిసి ఈనెల 11వ తారీఖున జరగబోయే డాక్టర్ షేక్ ఇస్మాయిల్ కుమార్తె వివాహ మహోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది. ఈకార్యక్రమంలో యర్రగొండపాలెం ముస్లిం మత పెద్దలు,మౌలానా హిదాయతుల్లా ,మౌలానా మహమ్మద్ హుస్సేన్ ,హఫీజ్ ఎండి ఖాజా . షేక్ సత్తార్ షేక్ షఫీ. షేక్ రియాజ్. తదితరులు పాల్గొన్నారు.

## సత్రశాల మల్లేశ్వర స్వామి వారిని దర్శించుకున్న యర్రగొండపాలెం మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు

**యర్రగొండపాలెం ఆంధ్ర జననాడు జూన్ 2:** పల్నాడు జిల్లా రెంటచింతల మండలంలోని కృష్ణా నది ఒడ్డున గల శ్రీ సత్రశాల మల్లేశ్వర స్వామి వారి ఆలయాన్ని మంగళవారం నాడు యర్రగొండపాలెం మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు మాట్లాడుతూ మల్లేశ్వర స్వామివారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని, రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ,రాష్ట్ర ప్రజలందరికీ మల్లేశ్వర స్వామి వారి ఆశీర్వాదం ఉండాలని కోరుకోవడం జరిగింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా ప్రక్షాళనపై వైఎస్సార్సీపీ అప్రమత్తం

**"అర్హులైన ఒక్క ఓటు కూడా తొలగిపోకూడదు" -- మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి**

**వెల్దుర్తి, ఆంధ్ర జననాడు, జూన్ 2:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ఓటరు జాబితా ప్రక్షాళన ప్రక్రియలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి హెచ్చరించారు. వెల్దుర్తిలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు), పార్టీ నాయకులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి ఓటు కీలకమని, ముఖ్యంగా పార్టీ సానుభూతిపరులు మరియు మద్దతుదారుల ఓట్లు జాబితాలో కొనసాగేందుకు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ అవసరమని సూచించారు. ఇతర రాష్ట్రాల్లో ఓటరు జాబితా ప్రక్షాళన సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాలను ప్రస్తావించిన మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, ఈసారి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని బీఎల్ఏలకు సూచించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించడం, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, తొలగింపులపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఓటరు తొలగింపుకు సంబంధించిన ప్రతి క్లెయిమ్‌ను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తప్పిపోకుండా చూడాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలపై ఉందని ఆమె పేర్కొన్నారు. ఓటరు జాబితా వ్యవహారాన్ని సాధారణ కార్యక్రమంగా కాకుండా పార్టీ భవిష్యత్తును ప్రభావితం చేసే కీలక అంశంగా పరిగణించి యుద్ధ ప్రాతిపదికన పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఓటుపై నిఘా, ప్రతి బూత్‌పై పర్యవేక్షణే విజయానికి పునాది అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి దేశాయి సమీర్ కుమార్ రెడ్డి, ఆర్టీఏ విభాగం రాష్ట్ర కార్యదర్శి కొత్తూరు వెంకటేష్ రెడ్డి, వైఎస్సార్ యూత్ పత్తికొండ నియోజకవర్గ అధ్యక్షుడు నర్సింగ్ అశోక్ కుమార్ రెడ్డి, పుల్లగుమ్మి నాగార్జున రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, మాధవస్వామి, సుదేపల్లె వెంకటేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్‌డ్ 2026 ఫలితాల్లో 'తేజ' ప్రభంజనం

**ఆల్ ఇండియా 217వ ర్యాంకుతో జిల్లా ఫస్ట్ సాధించిన వి.అఖిల రెడ్డి**

**మెయిన్స్, అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో జాతీయ స్థాయిలో సత్తా చాటిన విద్యార్థులు**

**అనంతపురం జిల్లా కీర్తిని జాతీయ స్థాయికి తీసుకెళ్లిన తేజ విద్యాసంస్థలు**

**అనంతపురం, ఆంధ్రజననాడు, జూన్ 2 :** దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్-2026 ఫలితాల్లో అనంతపురం నగరానికి చెందిన 'తేజ జూనియర్ కళాశాల' సరికొత్త రికార్డులను సృష్టించింది. కళాశాల విద్యార్థిని వి.అఖిల రెడ్డి ఆల్ ఇండియా స్థాయిలో 217వ ర్యాంకు సాధించి, అనంతపురం జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచి సంచలనం సృష్టించింది. ఈ ఘన విజయం పట్ల కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు మరియు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. బాధ్యతను మరింత పెంచిన విజయాలు: డైరెక్టర్ తేజేశ్వర రెడ్డిఈ సందర్భంగా తేజ విద్యాసంస్థల డైరెక్టర్ తేజేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. కళాశాల స్థాపించిన మొదటి సంవత్సరం నుంచే వరుసగా ప్రతి ఏటా జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో జాతీయ స్థాయి ర్యాంకులు సాధిస్తున్నామని, మొన్న ఇంటర్ ఫలితాల్లో స్టేట్ టాప్ ర్యాంకులు, నిన్న జేఈఈ మెయిన్స్, నేడు అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో జాతీయ స్థాయి ర్యాంకులు రావడం మా విద్యాసంస్థల బాధ్యతను మరింత పెంచిందన్నారు. అనంతపురం జిల్లా కీర్తి ప్రతిష్టలను జాతీయ స్థాయిలో నిలబెట్టిన మా విద్యార్థులకు, మాపై నమ్మకం ఉంచిన తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలని తెలిపారు. జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో కూడా తమ విద్యార్థులు అద్భుతమైన ర్యాంకులు సాధించారని ఆయన గుర్తుచేశారు. మూడేళ్లలోనే చరిత్ర తిరగరాశాం.. కళాశాల చైర్‌పర్సన్ ఉమా దేవి మాట్లాడుతూ.. కళాశాల స్థాపించిన కేవలం మూడు సంవత్సరాల కాలంలోనే తమ విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఇంతటి ప్రతిభ చూపడం గర్వంగా ఉందన్నారు. విద్యార్థుల కఠోర శ్రమ, నిష్ణాతులైన అధ్యాపకుల బోధన వల్లే ఇది సాధ్యమైందని, భవిష్యత్తులో మరిన్ని మెరుగైన ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అకడమిక్ డైరెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ.. దశాబ్దాల చరిత్ర, వందలాది బ్రాంచ్‌లు ఉండి, లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేసే పెద్ద సంస్థలు కూడా సాధించలేని అద్భుత ఫలితాలను, తేజ జూనియర్ కళాశాల సాధారణ విద్యార్థులతో, ఒకే చోటు నుండి సాధించి చరిత్రను తిరగరాసిందని కొనియాడారు. మరో అకడమిక్ డైరెక్టర్ ఆదర్శ్ మాట్లాడుతూ.. గత ఏడాది (2025) జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఆల్ ఇండియా 81వ ర్యాంక్, మెయిన్స్‌లో 151వ ర్యాంక్, నీట్‌లో 1872వ ర్యాంకులతో ఇప్పటికే పోటీ ప్రపంచంలో అగ్రగామిగా నిలిచామని, ఆ పరంపరను ఈ ఏడాది కూడా కొనసాగించామని తెలిపారు. జేఈఈ మెయిన్స్ ర్యాంకుల వివరాలు: భార్గవి (232), అఖిల (976), అన్వేష్ (4005), జశ్వంత్ నాయక్ (4024), వికాస్ (17998), భరణి (19312), ఇందు వర్ధన్ రెడ్డి (29951), తేజ (34992), నారాయణ రెడ్డి (39664), అరుణ్ కుమార్ (43372), లాలూ ప్రసాద్ నాయక్ (44176). వీరంతా మెరుగైన ర్యాంకులతో అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించి నేడు ఘన విజయం సాధించారని పేర్కొన్నారు. మిన్నంటిన సంబరాలు - విద్యార్థులకు అభినందనలుఅత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను తేజ విద్యాసంస్థల డైరెక్టర్ తేజేశ్వర్ రెడ్డి, చైర్‌పర్సన్ ఉమాదేవి, సీఈఓ అనిల్ కుమార్, అకడమిక్ డైరెక్టర్లు సాయి చైతన్య, నేత్ర వాణి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్లు రాజశేఖర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, వెంకటేష్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ పెద్ది రెడ్డి, వహీద్ ఖాన్, ఫాతిమా మేడమ్ మరియు అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు. తమ పిల్లల విజయాల పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ, యాజమాన్య కృషిని కొనియాడారు.

## గుత్తి రైల్వే స్టేషన్‌లో సాంకేతిక లోపం.. 35 నిమిషాలు ఆలస్యంగా బయలుదేరిన యశ్వంత్‌పూర్--కటిహార్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్

**గుత్తి, జూన్ 3 (ఆంధ్ర జననాడు):** గుత్తి రైల్వే స్టేషన్‌లో మంగళవారం యశ్వంత్‌పూర్--కటిహార్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలుకు సాంకేతిక లోపం తలెత్తడంతో కొద్దిసేపు ఆందోళన నెలకొంది. రైలు ప్లాట్‌ఫాం నంబర్--1 వద్ద నిలిచి ఉన్న సమయంలో రెండు బోగీల మధ్య ఉన్న కప్లింగ్ (జాయింట్ స్క్రూ కప్లింగ్) విడిపోవడంతో అధికారులు అప్రమత్తమయ్యారు.రైల్వే అధికారుల వివరాల ప్రకారం, యశ్వంత్‌పూర్ నుంచి కటిహార్‌కు వెళ్తున్న ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు (నెం. 06571) గుత్తి రైల్వే స్టేషన్‌కు చేరుకున్న అనంతరం ఎస్-6, ఎస్-7 కోచ్‌ల మధ్య ఉన్న కప్లింగ్‌లో లోపం ఏర్పడింది. ఈ విషయాన్ని గమనించిన లోకో పైలట్ వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న రైల్వే సాంకేతిక సిబ్బంది, టెక్నీషియన్లు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టారు. లోపాన్ని సరిచేసిన అనంతరం రైలును తిరిగి ప్రయాణానికి సిద్ధం చేశారు.ఈ ఘటన కారణంగా యశ్వంత్‌పూర్--కటిహార్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సుమారు 35 నిమిషాలు ఆలస్యంగా గుత్తి స్టేషన్ నుంచి బయలుదేరింది. సంఘటనపై రైల్వే అధికారులు విచారణ చేపట్టినట్లు సమాచారం.

# పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

### జనసేన నేత వాసగిరి మణికంఠ

**అనంతపురం బ్యూరో , జూన్ 02( ఆంధ్ర జన నాడు ) :** ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదల పవన్ కళ్యాణ్‌పై కొందరు వ్యక్తులు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు, ప్రాంతీయ మరియు కుల విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలను ఖండిస్తూ గుత్తి పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో గుంతకల్ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ మాట్లాడుతూ, దేశ సమగ్రత కోసం పనిచేసే నాయకుడిగా పవన్ కళ్యాణ్ నిలిచారని పేర్కొన్నారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ప్రజా సమస్యలపై స్పందిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకుడిని లక్ష్యంగా చేసుకుని కొందరు అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు.డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ చేపడుతున్న రహదారుల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, అటవీ శాఖ సంస్కరణలు, పంచాయతీరాజ్ వ్యవస్థలో తీసుకొస్తున్న మార్పులు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడుతున్నాయని తెలిపారు. వాటిని ఒక కులానికి లేదా వర్గానికి మాత్రమే ఆపాదించడం తగదన్నారు.ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు సమాజానికి హానికరమని, తెలంగాణ రాష్ట్రంలో కూడా పవన్ కళ్యాణ్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. కొండగట్టు దేవాలయ అభివృద్ధి, వరద బాధితులకు ఆర్థిక సహాయం, ఏజెన్సీ ప్రాంతాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషిని ప్రస్తావించారు.రాజకీయ విభేదాలు ఉన్నా వ్యక్తిగత దూషణలు, అవమానకర చర్యలు సరికావని పేర్కొంటూ, భవిష్యత్తులో ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు పునరావృతమైతే జనసేన పార్టీ తరఫున తీవ్రంగా స్పందిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ, మండల అధ్యక్షులు చిన్న వెంకటేశులు, పాటిల్ సురేష్, వీరమహిళ నాయకురాలు రాజేశ్వరి, పార్టీ సీనియర్ నాయకులు బోయగడ్డ బ్రహ్మయ్య, గోరంట్ల నాగయ్య రాయల్, వెంకటపతి నాయుడు, ఓబులేసు, అశ్వ నాగప్ప, హసన్, ధను, గద్దల కార్తీక్, ఫిరోజ్ నాయక్, రమేష్, రవిప్రకాష్, గాజుల రాఘవేంద్ర, అంజి, సుంకర నాగరాజు, రామాంజనేయులు యాదవ్, విజయ్, అమర్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## వెట్టి చాకిరీ, మానవ అక్రమ రవాణా నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం!

**సమాజంలో ఇంకా కనిపిస్తున్న వెట్టి చాకిరీ, బాండెడ్ లేబర్, మానవ అక్రమ రవాణా వంటి సామాజిక దురాచారాలను పూర్తిగా నిర్మూలించేందుకు చట్టాలపై అవగాహనతో పాటు అన్ని శాఖల సమన్వయం అత్యంత కీలకమని జిల్లా ఎస్పీ ఎస్. సతీశ్ కుమార్, ఐపీఎస్ పేర్కొన్నారు.**

**పుట్టపర్తి, ఆంధ్రజననాడు, జూన్ 02 :** పుట్టపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన 'బానిస కార్మిక వ్యవస్థ నిర్మూలన చట్టం--1976' అవగాహన సదస్సులో పాల్గొన్న ఎస్పీ , బాధితులను గుర్తించి వారికి రక్షణ, న్యాయం, పునరావాసం కల్పించడంలో పోలీసు శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. మహిళలు, పిల్లలు, మానవ అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థ వంటి సున్నితమైన అంశాలపై కేసుల దర్యాప్తులో చట్టబద్ధ విధానాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శ్రీమతి అంకితా సూరన, ఐపీఎస్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి రాజశేఖర్ ,న్యాయవాది మహేష్ గారు, సైబర్ క్రైమ్ సీఐ గోపీనాథ్ రెడ్డి , ఎయిర్‌పోర్ట్ సీఐ బొజ్జప్ప , డీసీఆర్‌బీ సీఐలు లక్ష్మీకాంత్ రెడ్డి గారు, నరేందర్ రెడ్డి ఆఫ్టర్ కేర్ అధికారి ప్రియాంక ,=జుఋా డైరెక్టర్ భానుజా , ప్రతినిధులు, సీఐలు, ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.సురక్షితమైన, నేరరహిత సమాజ నిర్మాణం కోసం జిల్లా పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారు.

## బహుజనులకు రాజ్యాధికారం కావాలి..కంచర్ల కోటయ్య గౌడ్

**ఎర్రగొండపాలెం ఆంధ్ర జననాడు జూన్ 2:** మార్కాపురం జిల్లా కంభం పట్టణం నందు ఏపీ, బీసీ పెన్షనర్స్, ఉద్యోగ, ఉపాధ్యాయ రాష్ట్ర అధ్యక్షులు మాదాసు రంగనాయకులు ఆధ్వర్యంలో బహుజనులు రాజ్యాధికారం సాధించాలి అనే అంశంపై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంఘాల సీనియర్ నాయకులు కంచర్ల కోటయ్య గౌడ్ మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ ముస్లిం మైనార్టీ నాయకులు ప్రజలు బహుజన రాజ్యాధికారం వైపు పయనించాలని,అగ్రకుల పార్టీలు బహుజనులను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నారని,భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ కూడా బహుజనుల జీవితాలలో వెలుగులు రాలేదని,బహుజన యువత ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగంతో కొట్టుమిట్టాడుతున్నారని ,బహుజన ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలంటే బహుజనులకు రాజ్యాధికారం అవసరమని వారు పేర్కొన్నారు.కంభం పట్టణ వాసి విజయ్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగంలో ఉన్న న్యాయబద్ధమైన హక్కులను చట్టబద్ధమైన ఏ ఒక్కటి బహుజనలకు అందకుండా అన్ని రాజకీయ పార్టీలు మోసం చేస్తున్నాయని వివరించారు. ఈ సమావేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీలు నాయకులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ప్రాణరక్షక కవచం... టంగుటూరు టోల్ ప్లాజా సిబ్బందికి అవగాహన కల్పించి హెల్మెట్లు పంపిణీ చేసిన ప్రకాశం జిల్లా పోలీసులు

**టంగుటూరు, ఆంధ్రజననాడు, జూన్ 02:** రోడ్డు ప్రమాదాల నివారణ, ద్విచక్ర వాహనదారుల ప్రాణ రక్షణ మరియు రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ప్రకాశం జిల్లా పోలీసులు టంగుటూరు టోల్ ప్లాజాలోని రాజూ సిబ్బందికి ప్రత్యేక హెల్మెట్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.టంగుటూరు ఎస్సై ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రతా నియమాల ప్రాముఖ్యత, హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలు, ప్రమాదాల సమయంలో హెల్మెట్ ప్రాణాలను ఎలా కాపాడుతుందో సిబ్బందికి వివరించారు.ఈ సందర్భంగా టోల్ ప్లాజా సిబ్బందికి హెల్మెట్లను పంపిణీ చేసి, ప్రతి ప్రయాణంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం చట్టబద్ధమైన బాధ్యత మాత్రమే కాకుండా కుటుంబ సభ్యుల పట్ల బాధ్యత అని పోలీసులు తెలిపారు.అదేవిధంగా అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రజల ప్రాణాల రక్షణే ప్రధాన లక్ష్యంగా ప్రకాశం జిల్లా పోలీసులు రోడ్డు భద్రతపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఓటరు జాబితా ప్రక్షాళనపై వైఎస్సార్సీపీ అప్రమత్తం

**ఎర్రగొండపాలెం ఆంధ్ర జన నాడు జూన్ 2:** కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు ఈ నెల 15 వ తారీకు నుండి మన రాష్ట్రంలో ఎస్ ఐ ఆర్ ప్రారంభం కానున్న సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మరియు యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు ఎర్రగొండపాలెం నియోజకవర్గం లోని ప్రతి బూత్ పరిధిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరుల ఓట్లు తొలగించకుండా స్థానిక బిఎల్ వో లతో కలిసి పని చేసేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన బిఎల్ ఎ లను నియమించడం జరిగింది.ఇందులో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎలక్షన్ డిటిని కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియమించిన బిఎల్ ఎ ల ఫారాల ను సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు ఒంగోలు. సుబ్బారెడ్డి మండల కన్వీనర్ ఏకుల ముసలా రెడ్డి వివిధ మండలాల బూత్ కో-ఆర్డినేటర్స్ శేషం.రంగబాబు ,ఒద్దుల.లక్ష్మి రెడ్డి ,నారాయణ రెడ్డి , గుంటక.నాగార్జున రెడ్డి , ఆవుల.కోటిరెడ్డి ,కాందూరి.గురుప్రసాద్ మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వైద్యం కోసం వచ్చే దివ్యాంగ రోగులను ఇబ్బంది పెట్టవద్దు

### గుంతకల్లు పద్మ

**అనంతపురం, బ్యూరో జూన్ 02 ( ఆంధ్ర జన నాడు ) :** గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చే దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించి, వారిని ఇబ్బందులకు గురి చేయకుండా చూడాలని దివ్యాంగుల హక్కుల పోరాట సాధన సమితి అధ్యక్షురాలు గుంతకల్లు పద్మ కోరారు. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అజేంద్రరావుకు సమితి సభ్యులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగుల్లో అధిక సంఖ్యలో దివ్యాంగులు ఉన్నప్పటికీ వారికి తగిన ప్రత్యేక వసతులు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న దివ్యాంగుల హక్కుల చట్టం-2016 (ౠాఔణ ాాఔ) ప్రకారం దివ్యాంగులకు అందుబాటు సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు.చికిత్స కోసం వచ్చిన దివ్యాంగులను గంటల తరబడి క్యూలైన్లలో నిరీక్షింపజేయడం, ల్యాబ్‌లు, మందుల పంపిణీ కేంద్రాలు, అడ్మిషన్ విభాగాల్లో ప్రత్యేక ఏర్పాట్లు లేకపోవడం, అత్యవసర పరిస్థితుల్లో కూడా రోగులను వీల్‌చైర్‌లో తీసుకెళ్లకుండా నడిపించడం వంటి ఘటనలు చట్ట ఉల్లంఘనగా పరిగణించాల్సి ఉంటుందని తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది దివ్యాంగుల పట్ల జాలి, దయ, కరుణతో వ్యవహరిస్తూ వారికి అవసరమైన సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సమితి గౌరవ అధ్యక్షుడు బళ్లారి జఫ్రుల్లా ఖాన్, ప్రధాన కార్యదర్శి సురేంద్ర, కోశాధికారి నీలకంఠ, ఉపాధ్యక్షుడు హేమంత్‌తో పాటు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# జూన్ 5న వసతి గృహాలలో మొక్కలు నాటే కార్యక్రమం

### స్వర్ణ ఆంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం నెరవేరాలి
### నెట్ జీరో హెల్తీ క్యాంపస్‌ల ఏర్పాటుకు కృషి
### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

**కర్నూలు జూన్ 02 ( ఆంధ్ర జన నాడు ) :** స్వర్ణాంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా జూన్ 5న మొక్కలు నాటడం , నెట్ జీరో హెల్తీ క్యాంపస్‌ల ఏర్పాటుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ స్వర్ణాంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాల అమలు , నెట్ జీరో హెల్తీ క్యాంపస్ సంబంధిత అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని గురుకుల విద్యాసంస్థలు , సంక్షేమ వసతి గృహాలలో మరియు విద్యా సంస్థలను పర్యావరణమునకు హిత కేంద్రాలుగా మార్చడానికి కృషి చేయాలని తెలిపారు. నెట్ జీరో ఎనర్జీ లక్ష్యంతో నెడ్‌క్యాప్ ద్వారా సోలార్ ప్యానెల్‌ల ఏర్పాటు ద్వారా సొంతంగా విద్యుత్ తయారు చేసుకునే చర్యలు త్వరగా పూర్తి చేయాలని , పునరుత్పాదక శక్తి వినియోగాన్ని పెంచాలని సూచించారు. మియావాకి విధానంలో హైడెన్సిటీ మరియు అల్ట్రా హైడెన్సిటీ ప్లాంటేషన్‌లను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పావు ఎకరా (25 సెంట్లు) విస్తీర్ణంలో ఏడు లేయర్ల విధానంలో 750 ఔషధ మొక్కలు , 750 గుబురు పొదల మొక్కలు , 100 అతిపెద్ద మొక్కలు ,150 సాధారణ మొక్కలు ఈ విధంగా సుమారు 1625 మొక్కలను డి డబ్ల్యూ ఎం ఏ గుర్తించిన 13 విద్యా సంస్థలలో వివిధ పండ్ల రకాల మొక్కల తో కూడా జూన్ 5న నాటే చర్యలు తీసుకోవాలని పిడి నరసింహారెడ్డిని ఆదేశించారు. అందుకు అవసరమైన అన్ని చర్యలు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. మిగిలిన ట్రైబల్ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్ తదితర శాఖలకు చెందిన విద్యాసంస్థల్లో వారి అవసరాలకు అనుగుణంగా ప్లాంటేషన్ కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5 నాటికి మొక్కల ను నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా సమగ్ర కార్యాచరణ ఉండాలని తెలిపారు.నెట్ జీరో కార్యక్రమాల్లో భాగంగా బయో వేస్ట్, లిక్విడ్ వేస్ట్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ,గ్రీన్ వాటర్ నిర్వహణలో భాగంగా సోక్ పిట్లు, రైన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్లు,గ్రే వాటర్ పిట్ లు , కిచెన్ వేస్ట్ పిట్లల ఏర్పాటు వారి సంఖ్య మరియు ఉత్పత్తి,వాడుక మేరకు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ పనులకు సచివాలయ సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.వసతి గృహాల్లో విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారాన్ని అందించాలని , వారికి అవసరమైన ఫ్యాన్లు , లైట్లు , టాయిలెట్లు చక్కగా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని , దోమలు ఈగలు రాకుండా మెష్ లు ఏర్పాటు చేయాలని , మంచి త్రాగునీరు మరియు వాడుకోవటానికి నీరు ఎల్లప్పుడూ సమృద్ధిగా ఉండే విధంగా చూసుకోవాలని ఆదేశించారు. ఈ విధంగా ఏర్పాటు చేయడం వలన పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్లో మంచి స్థానంలో ఉంటామని విద్యార్థులు చక్కగా చదివి దేశానికి ఉపయోగపడతారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు వచ్చే ఐ.వీ.ఆర్.ఎస్. ఫోన్ కాల్ లకు ఏ విధంగా నంబరును నొక్కాలో తెలిపి మంచి పేరు తెచ్చే విధంగా చూసుకోవాలని తెలిపారు.వసతి గృహాల్లో మంచి త్రాగునీరు , లాయలెట్స్ వ్యవస్థ బాగా ఉండాలని విద్యార్థులు వచ్చే లోపు మిగిలిన అన్ని పనులు పూర్తి చేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ మనోహర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఇతర వసతి గృహాల , పాఠశాలలకు కావలసిన సౌకర్యాల విషయంలో డిపిఓ భాస్కర్ కల్పించుకొని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వసతి గృహాల్లో చాలా కాలంగా ఒకే చోట పని చేస్తున్న సిబ్బందిని కలెక్టర్ అనుమతి తీసుకుని మార్చాలని బీసీ వెల్ఫేర్ అధికారి ప్రసూనను ఆదేశించారు.వసతి గృహాల్లో త్రాగునీటి శాంపుల్ లను ఎప్పటికప్పుడు పరీక్షలు జరుపుకోవాలని , వంట చేసే సిబ్బంది , సెక్యూరిటీ వారు విద్యార్థులతో మంచి వ్యవహార శైలితో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశానికి డ్వామా పీడీ నర్సింహారెడ్డి, సోషల్ వెల్ఫేర్ అధికారి రాధిక , బీసీ వెల్ఫేర్ ప్రసూన , ట్రైబల్ వెల్ఫేర్ సురేష్ ,ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్ , కర్నూలు మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేష్ , అడిషనల్ కమిషనర్ కృష్ణ , మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ రఘు , డిపిఓ భాస్కర్ , నేడ్ క్యాప్ డి. ఓ. వీరేంద్ర , ఏపీఆర్జేసీ కోఆర్డినేటర్, నెట్ జీరో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్లు గంగాధర్ మరియు పద్మావతి , సంబందించిన అధికారులు పాల్గొన్నారు.

## రైతు సమస్యల పరిష్కారం కొరకు ఏఐకేఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

**కర్నూలు జూన్ 02 ( ఆంధ్ర జన నాడు ) :** ఖరీఫ్ సీజన్లో రైతు సమస్యల పరిష్కారం కొరకు ఈరోజు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏఐకేఎస్ కల్లూరు మండల కార్యదర్శి బి బి రాముడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైనా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే నాగేంద్రయ్య భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి చింతల మహేష్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది కాబట్టి ప్రభుత్వం ముందస్తుగానే రైతులకు, కౌలు రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు మరియు ఎరువులు 90% సబ్సిడీ ద్వారా ఇవ్వాలి. నాణ్యతలేని విత్తనాలు, నాణ్యతలేని ఎరువులు, పురుగు మందులు అరికట్టాలి. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేసి వ్యవసాయ భూములు ఉన్న రైతులందరికీ సాగునీరు అందించాలి.నాణ్యతలేని విత్తనాలు, నాణ్యతలేని ఎరువులు, పురుగు మందులు, కాలం చెల్లిన విత్తనాలు అరికట్టాలి.పెరిగిన అన్ని రకాల రసాయన ఎరువుల ధరలను తగ్గించాలి.ఉచిత పంటల భీమాను రైతులకు మరియు కౌలు రైతులందరికీ ఇవ్వాలి.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసం ధానం చేయాలి.ప్రభుత్వం రైతులకు ఇస్తున్న అన్నదాత సుఖీభవ పథకం డబ్బులను రూ.20 వేల రూపాయలు నుండి రూ.50 వేల రూపాయలకు పెంచాలి.తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగా రైతుల ందరికీ రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేయాలి.పెరిగిన వ్యవసాయ పెట్టుబడి ఖర్చులకు అనుగుణంగా బ్యాంకులు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి పంట రుణాలు ఇవ్వాలి.గ్రామ సచివాలయాల్లో అన్ని రకాల పంటలకు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచాలి. భారత ప్రభుత్వం అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందాలను ఉపసంహరి ంచుకోవాలి.జిల్లాలో రైతుల అధికారుల వ్యవసాయ అధికారుల సమన్వయంతో గ్రామాల్లో గ్రామసభలు జరిపి భూ యజమానితో సంబంధం లేకుండా కౌలు గుర్తింపు కార్డులు

ఇవ్వాలి. మరియు బ్యాంకుల్లో పంట రుణాలు ఇవ్వాలి.మరియు అలాగే పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరల పెంపుదలను ఉపసంహరి ంచుకోవాలి. పెట్రోలు డీజిల్ పై మూడు రూపాయలు పెంచి సామాన్య మధ్యతరగతి ప్రజలపై భారం వెయ్యడాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి చదువుల కాశి, సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు బీసన్న కుమారు రామాంజనేయులు గౌసియా రవియా భాష,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 15 వేల హెక్టార్లకు పెంచే విధంగా చర్యలు చేపట్టండి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు జూన్ 02 ( ఆంధ్ర జన నాడు ) :** జిల్లాలో ఉద్యానవన పంటల విస్తీర్ణాన్ని 15 వేల హెక్టార్లకు పెంచే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కర్నూలు మండలంలోని తొలిసాపురం గ్రామంలో గోవర్ధన్ రెడ్డి అనే రైతు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ పంటను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రైతు గోవర్ధన్ రెడ్డి సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటను పరిశీలించి, అక్కడ అమలు చేస్తున్న డ్రిప్ ఇరిగేషన్ విధానం, అంతర పంటల సాగు వివరాల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు... డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్న రైతులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థలోని వివిధ భాగాల వినియోగం, నిర్వహణపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్క్రీన్ ఫిల్టర్, వాల్వులు, హెడ్ కంట్రోల్ యూనిట్ (హెచ్‌సీయూ) వంటి పరికరాల ప్రాముఖ్యతతో పాటు, డ్రిప్ ద్వారా ఎరువుల పంపిణీ చేసే ఫెర్టిగేషన్ విధానంపై రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అందించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఉద్యానవన పంటల విస్తీర్ణాన్ని మరింత పెంచే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. కాలానుగుణ పంటలతో పాటు దీర్ఘకాలిక పంటల సాగును ప్రోత్సహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రత్యేకంగా మామిడి, జామ, నిమ్మ తదితర దీర్ఘకాలిక తోటల పంటలన్నింటిలో డ్రిప్ ఇరిగేషన్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీటి పొదుపుతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన రైతులకు విస్తృత అవగాహన కల్పించి ఎక్కువ మంది లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. గత ఏడాది జిల్లాలో 8,260 హెక్టార్లలో డ్రిప్ ఇరిగేషన్‌ను అమలు చేశామని, ఈ ఏడాది 10,000 హెక్టార్లలో నిర్దేశించిన డ్రిప్ ఇరిగేషన్ లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, డ్వామా పిడి నరసింహ రెడ్డి, ఏపీఎంఐపీ పిడి శ్రీనివాసులు, ఉద్యాన శాఖ అధికారి రాధాకృష్ణారెడ్డి, ఏపీఎంఐపీ ఏపిడి ఫిరోజ్, కర్నూలు తహశీల్దార్ రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర జననాడు
తెలుగు దినపత్రిక
బుధవారం 03 - 06 - 2026

# మేలో రికార్డు స్థాయిలో పన్ను వసూళ్లు ప్రభుత్వానికి రూ.4987 కోట్ల రాబడి

**ఈ ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయి వసూళ్లతో**

**వాణిజ్య పన్నుల శాఖ సరికొత్త చరిత్ర**

**మేలో రూ.4987 కోట్ల భారీ ఆదాయం**

రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ఈ ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయి వసూళ్లతో సరికొత్త చరిత్ర సృష్టించింది. గత ఏప్రిల్ నెలలో సాధించిన రికార్డు ఫలితాల పరంపరను కొనసాగిస్తూ, మే 2026 నెలలో రాష్ట్రం రూ.4987 కోట్ల భారీ ఆదాయం ఆర్జించింది. ఇది గతేడాది మేతో పోలిస్తే 19 శాతం అంటే రూ.737 కోట్లు అధికం. సంప్రదాయ పద్ధతులకు స్వస్తి పలికి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ), అత్యాధునిక డేటా అనలిటిక్స్ వంటి వినూత్న సాంకేతికతను అమలు చేయడం వల్లే ఈ వృద్ధి సాధ్యమైందని వాణిజ్య పన్నుల శాఖ ప్రధాన కమిషనర్ అహ్మద్‌బాబు పేర్కొన్నారు.ఏపీలో మే నెలకు సంబంధించి నికర జీఎస్టీ వసూళ్లు రూ.3,037 కోట్లు నమోదయ్యాయి. కిందటి సంవత్సరం ఇదే నెలతో పోలిస్తే 16 శాతం అధికం. దీంతో జీఎస్టీ వసూళ్లలో జాతీయ సగటును మించింది. జాతీయ స్థాయిలో సగటు వృద్ధి రేటు కేవలం 6 శాతంగా నమోదు కాగా, ఏపీ 16 శాతం వృద్ధిని సాధించింది. దక్షిణాది రాష్ట్రాల్లో కర్ణాటక 17 శాతం ప్రథమ స్థానంలో నిలవగా, ఆంధ్రప్రదేశ్ రెండో స్థానాన్ని కైవసం చేసుకుంది.దేశవ్యాప్తంగా జీఎస్టీ వసూళ్లు రూ.1,94,184 కోట్లు : పొరుగు రాష్ట్రాలైన కేరళ 15 శాతం, తెలంగాణ 14 శాతం, తమిళనాడు 12 శాతం కంటే ఆంధ్రప్రదేశ్ మెరుగైన వృద్ధి రేటుతో ముందంజలో ఉంది. మరోవైపు మే నెలలో దేశవ్యాప్తంగా జీఎస్టీ వసూళ్లు రూ.1,94,184 కోట్లు వచ్చాయి. గతేడాది మే నెలతో పోలిస్తే 3.2 శాతం వృద్ధి నమోదైంది.ఆంధ్రప్రదేశ్? పన్ను ఎగవేతలను సమర్థవంతంగా అడ్డుకునేందుకు వాణిజ్య పన్నుల శాఖ డిజిటల్ లావాదేవీలను నిశితంగా విశ్లేషిస్తోంది. పన్నులు చెల్లించకుండా తప్పించుకుంటున్న 20,391 మంది నమోదు కానీ వ్యాపారులను గుర్తించి, వారిని పన్ను పరిధిలోకి తెచ్చింది. జీఎస్టీ రిజిస్ట్రేషన్లను విద్యుత్ వినియోగదారుల ఖాతాలతో అనుసంధానించడం ద్వారా నకిలీ చిరునామాలతో చలామణి అవుతున్న సంస్థలకు అడ్డుకట్ట వేసింది.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ) ఆధారిత వ్యవస్థ ద్వారా తప్పుడు ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ క్లెయిమ్‌లను, నకిలీ ఇన్వాయిస్‌లను రియల్ టైమ్‌లో గుర్తించి నోటీసులు జారీ చేస్తోంది. రిజిస్ట్రేషన్ శాఖ, రెరా, గనులు-భూగర్భ శాఖ డేటాను జీఎస్టీతో అనుసంధానించింది. దీనివల్ల రియల్ ఎస్టేట్, మైనింగ్ రంగాల్లో పన్ను ఆదాయం గణనీయంగా పెరిగింది. రానున్న రోజుల్లో ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత విస్తృతం చేయబోతోంది. రాష్ట్రంలోని 17 డివిజన్లలో ఏఐ ఆధారిత ‘రిస్క్ ప్రొఫైలింగ్’ను పూర్తిస్థాయిలో అమలు చేయనుంది. ఈ-వే బిల్లుల పరిశీలనను వేగవంతం చేయడంతో పాటు, పన్ను బకాయిలు చెల్లించని వారిపై బ్యాంక్ అటాచ్‌మెంట్ల ద్వారా వసూళ్లను ముమ్మరం చేయనుంది.

# ఆహార భద్రతపై సర్కార్ ఫోకస్

**ఇకపై హోటళ్లు, ఆహార తయారీ సంస్థలకు రేటింగ్**

**కలుషిత ఆహారం, నీటి కాలుష్య కట్టడిపై ప్రభుత్వం**

**మార్గదర్శకాలు - ప్రమాదకర ప్రాంతాలకు మ్యాపింగ్**

నేటి కాలంలో కాదేది కల్తీకి అనర్హం అన్నట్లుగా ఉంది. ఉరుకుల పరుగుల జీవితంలో అందరూ బిజీ అయిపోయారు. ఇంట్లో వండే తీరిక లేక, కొందరికి ఓపిక లేక, ఆహార పదార్థాలను బయట కొనుగోలు చేస్తున్నారు. ఇదే కొందరు వ్యాపారులకు వరంగా మారింది. ఇష్టమొచ్చినట్లు కల్తీ చేసి వ్యాపారాన్ని సాగిస్తున్నారు. ఫలితంగా వీరి దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. రోజుల తరబడి దుకాణాల్లో నిల్వ ఉన్నా పదార్థాలను బయట పారేయకుండా వంటకాల్లో ఉపయోగిస్తున్నారు. ఆరోగ్యానికి హాని కలిగించే రంగులు, ఇతర పదార్థాలను వాడుతున్నారు. దీంతో చాలా మంది వీటిని తిని అనారోగ్యానికి గురవుతున్నారు.ఇటీవల అధికారుల దాడుల్లో ఆహార కల్తీ ఉదంతాలు ఆందోళన కలిగిస్తున్నాయి. అక్రమార్కులు ఆహార కల్తీకి పాల్పడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటమే కాదు, ప్రభుత్వానికీ సవాల్ విసురుతున్నారు. ఈ క్రమంలోనే కలుషిత ఆహారం, తాగునీటి సమస్యలకు అడ్డుకట్ట వేసేలా చర్యలు చేపట్టాలని ఆహార భద్రత, ప్రమాణాల శాఖ (ఐపీఎం)తోపాటు కీలక శాఖలను ఏపీ సర్కార్ అప్రమత్తం చేసింది. ఆహార కల్తీ కట్టడిలో భాగంగా సమగ్ర వ్యూహాన్ని సిద్ధం చేసింది.లైసెన్స్, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ సమర్థంగా నిర్వహిస్తూ నిఘా పెంచాలని ప్రభుత్వం తెలిపింది. ప్రతి ఆరు నెలలకోసారి జిల్లా స్థాయి కమిటీ సమావేశాలు నిర్వహించాలని పేర్కొంది. ఈ మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రజలు ఎక్కువగా వినియోగించే, త్వరగా కలుషితమయ్యే ప్రమాదం ఉన్న పాలు, పండ్లు, మాంసం, కూరగాయలు, తాగునీరు లాంటి హైరిస్క్ కేటగిరీలపై ఇకపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించింది. కేవలం ఫుడ్ సేఫ్టీ (ఐపీఎం) మాత్రమే కాకుండా మున్సిపల్, పంచాయతీ రాజ్, తూనికలు- కొలతలు, ఉద్యాన,

పశువైద్య శాఖల అధికారులు ఉమ్మడిగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సర్కార్ ఆదేశించింది.పరిశుభ్రతకు రేటింగ్ :ఆహార పదార్థాల నాణ్యత పరీక్షకు ‘ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్’ సంచార వాహనాలను వినియోగిస్తారు. ఇవి మార్కెట్లు, సంతల్లో తిరుగుతూ అక్కడికక్కడే ఆహార నమూనాలను పరీక్షించి ఫలితాలను వెల్లడిస్తాయి. అంతేకాక రెస్టారెంట్లు, హోటళ్లు, ఆహార తయారీ పరిశ్రమల్లో పరిశుభ్రత ప్రమాణాలు తనిఖీ చేసి రేటింగ్ ఇస్తారు. ఆడిటింగ్ నిర్వహిస్తారు. ప్రమాణాలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటారు.ప్రయోగశాలల బలోపేతం దిశగా :ఫుడ్ సేఫ్టీ విభాగంలో 80 శాతం ప్రయోగశాలల్లో 69 శాతం ఖాళీలు ఉన్నాయి. 150 పోస్టుల భర్తీకి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం తెలపడంతో దీనిపై దృష్టిసారించారు.నీటి నమూనాలు, ఆహారం పరీక్షలు చేసి, ప్రమాదకర పరిస్థితులున్న ప్రాంతాలను మ్యాపింగ్ చేసి పర్యవేక్షిస్తారు.ప్రతి తనిఖీ, సేకరించే ఆహార నమూనా, జారీ చేసే నోటీసులు, సీజ్ చేసిన సామగ్రి, కోర్టు తీర్పుల వివరాలు ఎప్పటికప్పుడు ఫోస్కోస్, నిరంతర తనిఖీలు, నమూనాల సేకరణ ద్వారా ఆహార భద్రత నిబంధనల అమలు (ఫోస్కోరిస్) యాప్‌లలో నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చింది.

# సమర్థ నాయకత్వం, వేగం కారణంగా ప్రపంచపటంలో ‘ఏపీ’ నిలిచింది

**మంత్రి లోకేశ్**

**డేటా సెంటర్లపై యువతలో భయాన్ని పోగొట్టాలి**

**ముంబయిలో బ్యాంక్ ఆఫ్ అమెరికా సదస్సులో**

**మంత్రి లోకేశ్ వ్యాఖ్యలు**

సమర్థ నాయకత్వం, స్పీడ్, ఏపీని ప్రపంచపటంలో నిలబెట్టాయని మంత్రి లోకేశ్ స్పష్టంచేశారు. రాష్ట్రానికి గూగుల్ ఎంత ముఖ్యమో చిన్న, మధ్య తరహా కంపెనీలూ అంతే ముఖ్యమని తెలిపారు. డేటా సెంటర్లపై భయాలను పోగొట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్?లో మూడు ఎకనామిక్ రీజియన్స్?ను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.‘అభివృద్ధికి కొత్త సరిహద్దులు’ పేరుతో బ్యాంక్ ఆఫ్ అమెరికా ముంబయిలో నిర్వహించిన సదస్సులో మంత్రి లోకేశ్? పాల్గొన్నారు. భారతదేశాన్ని భవిష్యత్?కు సిద్ధం చేయడం-ఆంధ్రప్రదేశ్ అనుభవం అనే అంశంపై నిర్వహించిన ఫైర్ సైడ్ చాట్‌లో లోకేశ్? పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్, ఆర్సెలార్ మిత్తల్, పుట్టపర్తి వద్ద ఐదోతరం ఫైటర్‌జెట్ పరిశ్రమల ఏర్పాటు ఏపీ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కి నిదర్శనమని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉందన్నారు. ప్రధాని మోదీ సహకారం, చంద్రబాబు కృషితో పెట్టుబడులను విజయవంతంగా రాబడుతున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని స్పష్టంచేశారు.“మొత్తం ప్రక్రియను సరళంగా, వేగంగా చేయడం, నిలకడ విధానాలకు అనువైన వాతావరణాన్ని కల్పించడం, ఈ మూడూ నేను ఫాలో అవుతాను. గూగుల్ ఎంత ముఖ్యమే చిన్న, మధ్యతరహా పరిశ్రమలూ అంతే ముఖ్యం. ఎంఎస్ఈల వల్ల క్షేత్రస్థాయిల అధిక ఉద్యోగాలొస్తాయి. మా ఎంఎస్ఈ మంత్రి సారథ్యంలో ఇప్పుడు డీమ్డ్ పర్మిషన్స్ విధానాన్ని పరిశీలిస్తున్నాం. దీని ద్వారా పెట్టుబడిదారులు వ్యాపారాన్ని ప్రారంభించవచ్చు. మూడేళ్లలో అనుమతులు వాటంతటవే వచ్చేస్తాయి. అవన్నీ ఆన్‌లైన్ చేయాలనుకుంటున్నాం. ఇప్పటికే నాలా పన్ను చట్టాన్ని సవరించాం. ఇలా చాలా సంస్కరణలు ప్రారంభించాం. అన్నింటికీ సమాధానం లేకపోవచ్చు. కానీ మా ఉద్దేశం సుస్పష్టం. ఎంఎస్ఈల ప్రోత్సాహం దిశగానే రాష్ట్రంలో అడుగులు పడుతున్నాయి.” - లోకేశ్, మంత్రి డేటా సెంటర్లపై భిన్నాభిప్రాయాలున్నాయని లోకేశ్ పేర్కొన్నారు. వాటిని పోగొట్టాల్సిన అవసరం ఉందన్నారు. డేటా సెంటర్లు మంచివని కొందరు, చెడ్డవని కొందరు అంటుంటారని చెప్పారు. అవి మంచివి కావని నమ్మే వారితో మాట్లాడటం ముఖ్యమన్నారు! అమెరికా పరంగా చూస్తే అది మంచి ఉదాహరణ కాదన్నారు. భారతదేశంలో వన్ నేషన్ వన్ గ్రిడ్ ఉందని, అమెరికాలో అది లేదని తెలిపారు. నీటి విషయానికొస్తే ప్రతీ సంవత్సరం గోదావరి నుంచి దాదాపు 3,000ల టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తోందని పేర్కొన్నారు. ఇది వియత్నాం, బ్రెజిల్ వంటి దేశాల నీటి వినియోగంతో సమానమని లోకేశ్ వివరించారు.‘మేం నిర్మించాలనుకుంటున్న 6.5 గిగావాట్ల డేటా సెంటర్లకు కేవలం ఒక టీఎంసీ నీరు చాలు! ఒక గిగావాట్ థర్మల్ పవర్ ప్లాంట్‌కు, డేటా సెంటర్ కంటే 7 రెట్లు ఎక్కువ నీరు వినియోగిస్తున్నాం. కానీ అంతా డేటా సెంటర్ గురించే మాట్లాడుతున్నారు తప్ప థర్మల్ ప్లాంట్ గురించి మాట్లాడటం లేదు. యువతతో ఈ విషయాలను మాట్లాడం ముఖ్యం. మేం అదే పనిచేస్తున్నాం. డేటా సెంటర్లు వచ్చే ప్రాంత ఎంపీ స్వయంగా యువతను కలిసి ఓపెన్ చాట్ చేస్తున్నారు. అవసరమైతే జోనింగ్ నిబంధనలు ఇంకొంత సవరించడానికీ సిద్ధమే’ అని లోకేశ్ పేర్కొన్నారు.“ఏఐని ఉపయోగిస్తూ నైపుణ్యాలను పెంచుకుని రీసెర్చ్‌పై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. కరిక్యులమ్?ను మార్చాల్సిన అవసరం ఉంది. ఏఐ, మెషిన్ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్ వంటి వాటిని తదుపరి తరం సాంకేతికతలకు అనుగుణంగా మార్చాలి. ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఆ విజన్ ఉంది. అందుకే అటు విద్య, ఇటు ఐటీ శాఖలు రెండింటినీ నాకు కేటాయించి వాటిని అనుసంధానించమన్నారు. కేవలం ఉద్యోగాలు వెతుక్కునే వారు మాత్రమే కాకుండా, ఉద్యోగాలు సృష్టించే యువతను తయారు చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం.” - లోకేశ్, మంత్రి‘కేంద్రం అద్భుతమైన విధానాలను రూపొందిస్తోంది. రాష్ట్రాలు వాటిని సొంతం చేసుకుని అమలు చేయాలి. కొన్ని రాష్ట్రాలు మిగతా వాటి కంటే బాగా పనిచేస్తున్నాయి. ఐదో తరం స్టెల్త్ ఫైటర్ జెట్ అయిన ఏఎంసీఏ ప్రాజెక్ట్ గురించి మాకు 2025 ఫిబ్రవరి, మార్చిలోనే తెలిసింది. నేను, రక్షణ మంత్రిని కలిసి లేఖ ఇచ్చాను. ఆ ప్రాజెక్ట్ గురించి నిరంతరం ఫాలో అప్ చేశాను, ఒకసారి ఆయన సీఎం చంద్రబాబుకి ఫోన్ చేసి తాము సిద్ధంగా ఉన్నాం? ఏపీ సిద్ధంగా ఉందా? అని అడిగారు. కేవలం 36 రోజుల్లో పుట్టపర్తిలో 600 ఎకరాల భూమిని సేకరించి, భారత ప్రభుత్వానికి ఉచితంగా అందించాం. కేంద్ర ప్రభుత్వం ఆశించే వేగం, ఏదో ఒక రాష్ట్రానికే మద్దతు ఇస్తోందనే వార్తలు పూర్తిగా అవాస్తవం. వేగంగా పనిచేసే రాష్ట్రాలకే కేంద్రం మద్దతు ఇస్తుందని’ లోకేశ్? తేల్చిచెప్పారు.తాము కేవలం పెట్టుబడుల గురించే కాదని పాలసీలపై ఓపెన్ ఫీడ్‌బ్యాక్ కూడా ఇస్తామని లోకేశ్? స్పష్టంచేశారు. ఉద్యోగాలను సృష్టించే ఏ చట్టాన్నైనా మార్చడానికి, సంస్కరించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తేల్చిచెప్పారు. కొలువుల కల్పనే ప్రజాప్రభుత్వ ఏకైక ప్రాధాన్యతని తెలిపారు. తమ లక్ష్యం ఐదేళ్లలో 20 లక్షల జాబ్స్ సృష్టించడమన్నారు. ఆంధ్రప్రదేశ్ 22 క్లస్టర్లను నిర్మిస్తోందన్నారు. తాము కేవలం ఒకే నగరాన్ని కాకుండా, మూడు ఎకనామిక్ రీజియన్స్?ను అభివృద్ధి చేస్తున్నామని లోకేశ్ వెల్లడించారు.

# సల్మాన్ ఖాన్ కేసుపై సినిమా - బాలీవుడ్‌లో మొదలైన కొత్త వివాదం

**‘కాలా హిరన్’ సినిమా విడుదల ఆపాలని మేకర్స్‌కు**

**సల్మాన్ ఖాన్ లీగల్ నోటీసు**

**కృష్ణ జింకల వేట కేసు ఆధారంగా ఈ సినిమా నిర్మాణం**

**సోషల్ మీడియాలోని ప్రమోషనల్ కంటెంట్‌ను**

**తొలగించాలని నోటీసులో వెల్లడి**

**సల్మాన్, గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ వైరాన్ని కూడా ఈ**

**చిత్రంలో చూపిస్తున్నట్లు సమాచారం**

**వివాదాస్పద చిత్రాల నిర్మాత అమిత్ జానీ ఈ సినిమాకు**

**నిర్మాత**

బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్‌కు సంబంధించిన కృష్ణ జింకల వేట కేసు మరోసారి వార్తల్లోకి వచ్చింది. ఈ కేసు ఆధారంగా తెరకెక్కుతున్న ‘కాలా హిరన్’ సినిమా చుట్టూ కొత్త వివాదం రాజుకుంది. ఈ సినిమా విడుదలను తక్షణమే నిలిపివేయాలంటూ సల్మాన్ ఖాన్ లీగల్ టీం.. చిత్ర నిర్మాతలకు లీగల్ నోటీసులు పంపింది. ఈ పరిణామం బాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది.సినిమాకు సంబంధించిన పోస్టర్లు, ఇతర ప్రచార కంటెంట్‌ను వెంటనే తొలగించాలని సల్మాన్ తరపు న్యాయవాదులు తమ నోటీసులో స్పష్టంగా పేర్కొన్నారు. తమ డిమాండ్లను నెరవేర్చకపోతే తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తీవ్రంగా హెచ్చరించారు. దీంతో ‘కాలా హిరన్’ విడుదలపై అనిశ్చితి నెలకొంది. మే 29న ఈ సినిమాను ప్రకటించిన కొన్ని రోజులకే ఈ వివాదం మొదలవ్వడం గమనార్హం.భారత్ ఎస్. శ్రీనెత్ దర్శకత్వం వహిస్తున్న ‘కాలా హిరన్: ది బాటిల్ ఫర్ లెగసీ’ చిత్రానికి అమిత్ జానీ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. గతంలో కన్హయ్య లాల్ హత్య కేసు వంటి పలు వివాదాస్పద అంశాలపై సినిమాలు నిర్మించి అమిత్ జానీ వార్తల్లో నిలిచారు. ఇటీవలే ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. నిజ జీవితంలోని న్యాయ పోరాటాలు, యాక్షన్ ఘటనల స్ఫూర్తితో ఈ సినిమాను హాలీవుడ్ తరహాలో నిర్మిస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ చిత్రం టీజర్‌ను ఈ నెల 20న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తుండగా, ఇప్పుడు లీగల్ నోటీసులు అందాయి.ఈ సినిమా కేవలం కృష్ణ జింకల వేట కేసుకే పరిమితం కాదని, సల్మాన్ ఖాన్, గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ మధ్య ఉన్న వైరాన్ని కూడా సినిమా రూపంలో చూపించనున్నట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్‌లోని సంభల్, మొరాదాబాద్ వంటి నగరాల్లో ఈ సినిమా షూటింగ్ జరుపుకుంది. కోర్టు డ్రామా, క్రైమ్ థ్రిల్లర్ జానర్‌లో ఈ సినిమా ఉండబోతోందని చిత్ర యూనిట్ ప్రకటించింది. తాజా లీగల్ నోటీసులతో ఈ సినిమా భవిష్యత్తు ఏమిటనేది ఆసక్తికరంగా మారింది.

# సోషల్ మీడియాలో ‘మ్యాజిక్ లాంతర్లు’

**లైక్? కొట్టారో లైఫ్? ఖతం!**

సామాజిక మాధ్యమాల్లో అమాయకులే లక్ష్యంగా వల - వారి మాయలో పడి అమాయకుల విలవిల - ఉగ్రకోరల్లో చిక్కితే కేసులు తప్పవంటున్న పోలీసులు సోషల్ మీడియాలో పోస్టు నచ్చిందని లైక్ కొట్టారో ఇక అంతే సంగతులు. అసలు దాని ఉద్దేశం ఏమిటో తెలుసుకోకుండా స్పందిస్తే ఉగ్రవాదం కోరల్లో చిక్కుకునే ప్రమాదం ఉంది. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో వరుసగా జరుగుతున్న ఘటనలు ఈ విషయాన్ని రుజువు చేస్తున్నాయి. భావసారూప్యం ఉన్నవారిని గుర్తించేందుకు ఉగ్రవాదులు సోషల్ మీడియా మాటున విసురుతున్న వలలో చిక్కుకొని అమాయకులు విలవిల్లాడుతున్నారు.ఇదిగో ఉదాహరణలు మేడ్చల్‌లోని ఓ హోటల్‌లో సర్వర్ గా పని చేసే యూపీలోని ఘజియాబాద్‌కు చెందిన జయూద్ ఖాన్ (22) ఖాళీ సమయాల్లో బొమ్మ తుపాకులతో రీల్స్? చేస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్? చేస్తుండేవాడు. అతడి పోస్టులకు పాక్‌లోని ఐఎస్ఐ సానుభూతిపరులు హబీబ్, రాణా హుస్సేన్‌లైక్‌లతో దగ్గరయ్యారు. తర్వాత ఉగ్రవాదం వైపు రెచ్చగొట్టారు. అతడి వాలకాన్ని గమనించిన మేడ్చల్ పోలీసులు, అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. హైదరాబాద్ చంచల్‌గూడకు చెందిన సయిదా బేగం (38) భర్త నుంచి వేరుపడి ఇళ్లలో పని చేసుకుని బతుకుతోంది. ఖాళీ సమయంలో రీల్స్ చేస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టేది. ఆమె రీల్స్ కు లైకులు కొట్టడం ద్వారా దగ్గరైన పాకిస్థాన్ ఉగ్రవాద మూకలు క్రమంగా ఆమెలో అదే తరహా భావజాలం నూరిపోశారు. మరి కొంతమంది మహిళలను ఆకట్టుకునేలా సయిదా బేగంతో రీల్స్ చేయించారు. దేశవ్యాప్తంగా మొత్తం 42 మహిళలతో ఒక గ్రూప్ ఏర్పాటు చేసి, వారి ద్వారా విధ్వంసానికి కుట్రపన్నారు. విజయవాడకు చెందిన యువకులను అరెస్టు చేసినప్పుడు అసలు విషయం వెలుగులోకి వచ్చింది.ఏపీలోని విజయనగరానికి చెందిన సిరాజ్ ఉర్ రెహమాన్ గ్రూప్-2 పరీక్షలకు సిద్ధమయ్యేందుకు హైదరాబాద్ వచ్చి సోషల్ మీడియాలో జాతి వ్యతిరేక భావాలున్న పోస్టులకు ఆకర్షితుడయ్యాడు. సిరాజ్ ఉద్దేశాన్ని గమనించిన పాక్ ఉగ్రవాద మూకలు, అతడిని నెమ్మదిగా వ్యక్తిగత మెసేజ్?లతో ముగ్గులోకి దింపాయి. ఇలాంటి భావాలే ఉన్న హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ సమీర్‌ను పరిచయం చేశాయి. బిహార్?కు చెందిన ఆరిఫ్ హుస్సేన్ నేతృత్వంలో ఇలాంటి భావనతోనే ఉన్న మరికొందరు కలిసి దేశవ్యాప్తంగా పేలుళ్లకు పాల్పడేందుకు సిద్ధమయ్యారు.2025 మే 21న విజయనగరంలో బాంబు పేల్చాలని కుట్ర చేయగా అంతకు 5 రోజుల ముందు విజయనగరం పోలీసులు సిరాజ్‌ను అరెస్టు చేశారు. తర్వాత గల్ఫ్ దేశాలకు పారిపోతున్న ఆరిఫ్?తో పాటు హైదరాబాద్?కు చెందిన సయ్యద్?, మరికొందరిని కూడా అరెస్టు చేశారు.‘మ్యాజిక్ లాంతర్?’తో ఆకర్షణ : వారి ఆలోచనలు ఎలా ఉన్నాయంటే చీకట్లో దీపం పెడితే దాని వెలుతురుకు ఆకర్షితులైన కీటకాలు దానిచుట్టూ చేరతాయి. ఉగ్రవాదులు ఆ తరహాలోనే ఆన్‌లైన్ సామ్రాజ్యంలో తమకు అనుకూలమైన వారిని గుర్తిస్తున్నారు. ఈ విధానానికి పెట్టిన పేరే మ్యాజిక్? లాంతర్?. అంతర్జాల ప్రపంచంలో ఉగ్రమూకలు ఉద్దేశపూర్వకంగానే కొన్ని రెచ్చగొట్టే పోస్టులు పెడతాయి. వీటికి ఒకరిద్దరు మాత్రం అనుకూలంగా స్పందిస్తారు. పోస్టు పెట్టకపోయినా లైక్? చేస్తారు. ఇలాంటి వారిని తమదారికి తెచ్చుకుని విధ్వంసం దిశగా ఉగ్రమూకలు సిద్ధం చేస్తాయి. ఇంకో పద్ధతిలో సామాజిక మాధ్యమాల్లో పెట్టే పోస్టుల్లో తమకు పనికొస్తారని భావించిన వారిని గుర్తిస్తారు. వారి పోస్టులకు లైకులు కొట్టి దగ్గరవుతారు. ఆ తర్వాతే అసలు ఉద్దేశం వెల్లడిస్తారు. ఆ ఉగ్రవాదులు ఇదంతా పకడ్బందీగా ప్లాన్? చేస్తారు. అసలు తామేం చేస్తున్నామో తెలుసుకునేలోపే చాలామంది ఉగ్ర ఊబిలో కూరుకొని పోతున్నారు.పసిగట్టడం తేలికే : ఆన్‌లైన్ ద్వారా ఉగ్రవాద భావజాలం వ్యాప్తి చేయడం ఎంత సులభమో, దర్యాప్తు సంస్థలు కూడా అంతే తేలికగా ఇలాంటి వారిని గుర్తిస్తున్నాయి. ఆన్‌లైన్ ద్వారా జరుగుతున్న సమస్త సమాచారాన్ని దర్యాప్తు సంస్థలు నిత్యం వడపోస్తూనే ఉంటాయి. అందుకే చాలామంది కుట్రలు పన్నుతున్నప్పటికీ అవి కార్యరూపం దాల్చేలోపే బట్టబయలవుతున్నాయి. మరీ ముఖ్యంగా జాతి వ్యతిరేక భావజాలం, సంఘ విద్రోహ సమాచారం వంటివి కనిపించినప్పుడు అప్రమత్తంగా ఉండాలి. ఇలాంటి సందేశాలు కనిపించిన వెంటనే వాటి నుంచి బయటకు రావడం మంచిదని పోలీసులు సూచిస్తున్నారు.ద

# పక్కా ఇళ్లు వచ్చింది - సామూహిక గృహ ప్రవేశాలతో ఆదివాసీ గూడెం మురిసింది

**కొరారి పంచాయతీ కొత్తగూడలో ఇందిరమ్మ ఇళ్లకు సీఎం శ్రీకారం**

**మంత్రులతో కలిసి ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**ప్రత్యేక ఆకర్షణగా ఆదివాసీల గుస్సాడి సంప్రదాయ నృత్యాలుఅదో కుగ్రామం**

అక్కడి వారంతా గిరిజన సామాజిక వర్గంలో అత్యంత వెనకబడిన కొలాం తెగవారు. పూరిగుడిసెల్లో జీవిస్తున్న వారికి పక్కా ఇళ్లు కట్టించడంతో వారి సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా వచ్చి సామూహిక గృహ ప్రవేశాల్లో పాల్గొనడం వారిలో రెట్టించిన ఉత్సాహం నింపింది. జిల్లాల్లోనూ పండుగ వాతావరణంలో మంత్రుల సమక్షంలో గృహ ప్రవేశాలు జరిగాయి.కుమురం భీం జిల్లా కెరమెరి మండలంలోని కొరారి పంచాయతీ పరిధిలోకి వచ్చే కొత్తగూడలో కొలాంతెగ ఆదివాసీలకు కేటాయించిన పాతిక ఇళ్లను మంత్రులతో కలిసి సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదివాసీల గుస్సాడి సంప్రదాయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తొలుత గ్రామ సర్పంచితో కలిసి ముఖ్యమంత్రి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పైలాన్ ఆవిష్కరించారు. అనంతరం షేర్ వాల్ సాంకేతికత విధానంతో నిర్మించిన ఇంటిని పరిశీలించారు. ఆదివాసీలతో కలిసి నేలపై కూర్చొని వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన వారికి ఎవరికైనా ఇళ్లు రాకుంటే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఆదివాసీ గూడెంలు, గిరిజన తండాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం ప్రగతిపథంలో నడుస్తుందని సీఎం చెప్పారు.రెండో విడతలో 2.50 లక్షల ఇళ్లు : ‘ఈ ఏడాదిలో లక్ష మంది ఇళ్లు కట్టుకున్నారు. వచ్చే సంవత్సరం ఇదే తేదీన అన్ని గూడేల్లో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించి పండుగ చేసుకుందాం. అలాగే ప్రత్యేక డ్రైవ్ పెట్టి ఆదివాసీ గిరిజనులకు ఇళ్లు మంజూరు చేస్తాం. గతంలో నిర్మించుకున్న ఇళ్ల పైకప్పు గూన, రేకులు ఉన్న వారికి రెండో విడతలో స్లాబుకు అవకాశం కల్పిస్తున్నాం. రెండో విడతలో 2.50 లక్షల ఇళ్లు ఇక్కడి నుంచే మంజూరు చేస్తున్నాం. మహిళలను ఇంటి పెద్దగా గుర్తించి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. మిమ్మల్ని చూస్తుంటే దసరాకు వచ్చినట్లు ఉంది. చదువుతోనే జీవితాల్లో మార్పు వస్తుంది. అదొక్కటే కొత్త వెలుగులు నింపుతుంది.’ అని సీఎం గూడెం వాసులతో ముచ్చటించారు.ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల పండుగ : రాష్ట్రవ్యాప్తంగా పలు గ్రామాల్లోనూ ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు పండుగ వాతావరణంలో జరిగాయి. జిల్లాల్లోనూ స్థానిక మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం కులాస్?పూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల సామూహిక గృహ ప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పాల్గొన్నారు. లబ్ధిదారుల దంపతులకు నూతన వస్త్రాలను ఎమ్మెల్యే అందించారు. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్ నగర్‌లో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ప్రారంభించారు. లబ్ధిదారు మహిళలకు సారె సమర్పించారు. భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ఆరో వార్డులో నిర్మించిన రెండు ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. మెదక్ జిల్లా రేగోడు మండలం గజ్వాడ గ్రామంలో వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు చేయించారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు.అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నాం. పేదలు ఇల్లు కట్టుకోవాలి. ఏదో ఓ రకంగా రెండు, మూడు లక్షలు ఎక్కువైనా పట్టుదలతో ఇల్లు కట్టుకోవడమంటే ఇది సమాజానికి ఒక సందేశం, స్ఫూర్తి. అర్హత ఉంటే ఇల్లు ఇవ్వాల్సిందే. ఎవరికి కూడా ఇల్లు వస్తుందో? లేదో? అనే మాట, సందేహం రాకూడదు” - దామోదర రాజనర్సింహ, వైద్యారోగ్యశాఖ మంత్రి

## ఈ టైమ్‌లో నడిస్తే బరువు ఇట్టే తగ్గుతారు

వరైనా సరే సులభంగా చేసే ఈ వ్యాయామంతో ఇంకా అనేక ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. కానీ, చాలా మందికి మార్నింగ్ వాకింగ్ లేదా సాయంత్రపు నడక బెటరా? ఎప్పుడు వాకింగ్ చేస్తే మంచిది అనే సందేహం వస్తుంది. కానీ, ప్రతి రోజూ మార్నింగ్ వాకింగ్ చేయడం గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. మార్నింగ్ వాకింగ్ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..ఆరోగ్యంగా ఉండడానికి శారీరక శ్రమ చాలా ముఖ్యం అంటున్నారు వైద్య ఆరోగ్య నిపుణులు. ముఖ్యంగా గుండె ఆరోగ్యానికి వాకింగ్ ఎంతగానో సాయపడుతుందని చెబుతున్నారు. ఎవరైనా సరే సులభంగా చేసే ఈ వ్యాయామంతో ఇంకా అనేక ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. కానీ, చాలా మందికి మార్నింగ్ వాకింగ్ లేదా సాయంత్రపు నడక బెటరా? ఎప్పుడు వాకింగ్ చేస్తే మంచిది అనే సందేహం వస్తుంది. కానీ, ప్రతి రోజూ మార్నింగ్ వాకింగ్ చేయడం గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. మార్నింగ్ వాకింగ్ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..మార్నింగ్ వాక్ రక్త ప్రసరణను మెరుగుపరిచి.. అధిక రక్తపోటును తగ్గిస్తుందని వైద్య నిపుణులు వెల్లడిస్తున్నారు. ఇంకా ఎక్కువ శారీరక శ్రమ లేకుండానే గుండె కండరాలను బలోపేతం చేస్తుందని వివరిస్తున్నారు. ముఖ్యంగా ఉదయాన్నే నడవడం వల్ల శరీరంలో పేరుకుపోయిన కొవ్వు కరిగిపోతుందని వివరిస్తున్నారు. ప్రతిరోజూ ఖాళీ కడుపుతో 30 నిమిషాలు నడిస్తే బెల్లీ ఫ్యాట్ ఈజీగా బర్న్ అవుతుంది. అలాగే జీర్ణక్రియ పనితీరు మెరుగుపడుతుందని అంటున్నారు.మార్నింగ్ వాక్ చేయటం వల్ల బీపి కంట్రోల్ అవుతుంది. దీంతోపాటు గుండెజబ్బులు, స్ట్రోక్స్ వంటి సమస్యల్ని కూడా దూరం చేసుకోవచ్చు అంటున్నారు. వాకింగ్‌తో బాడీలో కేలరీలు బర్న్ అవుతాయి. దీంతో పాటు బరువు కూడా తగ్గుతారు. ముఖ్యంగా ఖాళీ కడుపుతో ఉదయాన్నే నడిస్తే శక్తి పెరుగుతుంది. బాడీతో పాటు మైండ్ రీఫ్రెష్ అవుతుంది. యాక్టివ్‌గా ఉంటారు.

## బీర్ లవర్స్ ఇది మీ కోసమే
## చల్లటి బీర్లు తెగ తాగేస్తున్నారా.. మీ బాడీ షెడ్డుకే

చలికాలంలో ఐస్ క్రీమ్ తినేవాడు రొమాంటిక్ ఫెలో ఇది ఒక సినిమా డైలాగ్. మరి ఎండాకాలంలో మిట్ట మధ్యాహ్నం చల్లటి బీర్ తాగేవాడు ఏమవుతాడో ఈ స్టోరీలో చూడండి. ఎండాకాలం వచ్చిందంటే బీర్లకు డిమాండ్ భారీగా పెరుగుతుంది. ఆ వివరాలు ఇలా..చలికాలంలో ఐస్ క్రీమ్ తినేవాడు రొమాంటిక్ ఫెలో ఇది ఒక సినిమా డైలాగ్. మరి ఎండాకాలంలో మిట్ట మధ్యాహ్నం చల్లటి బీర్ తాగేవాడు ఏమవుతాడో ఈ స్టోరీలో చూడండి. ఎండాకాలం వచ్చిందంటే బీర్లకు డిమాండ్ భారీగా పెరుగుతుంది. చల్లటి బీరు నోట్లో పడగానే హుషారు ఎక్కువై టెంపరేచర్లు పడిపోయిన ఫీలింగ్ వచ్చేస్తుంది. ఇలా వేసవికాలంలో బీర్లను మంచినీళ్లలో లేపడం మద్యం ప్రియులకు అలవాటైన పని. ఇక యువతరం గురించి అయితే చెప్పాల్సిన పనిలేదు. చల్లటి బీర్ల కోసం కొన్ని కిలోమీటర్లు వెళ్లి అయిన తెచ్చుకుంటారు. అసలే 40 డిగ్రీలు దాటుతున్న ఈ ఎండల్లో చల్లటి బీరు తాగడం మంచిదేనా.? ఒకవైపు ఎండలు మండిపోతుంటే చల్ల చల్లని బీరును శరీరంలోకి పంపించడం ఎంతవరకు సేఫ్.? టెంపరేచర్లు హెవీగా ఉన్నప్పుడు చల్లని బీర్ తాగడం వల్ల ఆరు రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయి.

## మరణం తర్వాత ఆత్మ ప్రయాణం ఎలా ఉంటుందో తెలుసా..?

గరుడ పురాణం కేవలం మతపరమైన విషయాలను మాత్రమే కాకుండా మన జీవిత ప్రయాణాన్ని ఎలా పవిత్రంగా మార్చుకోవాలో కూడా మార్గదర్శనం

చేస్తుంది. మరణం తర్వాత ఆత్మ పరిస్థితి, కర్మ ఫలితాల గురించి గరుడ పురాణంలో వివరించబడింది. జీవితం సార్థకం కావాలంటే ధర్మబద్ధంగా ఉండాలని గరుడ పురాణం స్పష్టంగా చెబుతుంది.గరుడ పురాణం కేవలం మతపరమైన విషయాలను మాత్రమే కాకుండా.. ఆధ్యాత్మిక శాంతిని పొందడానికి కూడా ఒక మార్గదర్శిగా నిలుస్తుంది. మరణం తర్వాత నిజం ఏంటి, అబద్ధం ఏంటి అనే విషయాలను ఇది స్పష్టంగా తెలియజేస్తుంది. గరుడ పురాణం మరణం తర్వాత జరిగే విషయాలను, కర్మ ఫలాలను, జీవితం అసలైన ఉద్దేశాన్ని వివరంగా తెలిపింది. సరైన ప్రవర్తన అవసరమని, ధర్మ మార్గాన్ని అనుసరించాలని గరుడ పురాణం చెప్పింది. గరుడ పురాణంలోని ముఖ్యమైన విషయం ఏంటంటే.. మనిషి తన జీవితంలో పొందిన అనుభవాల ద్వారానే మరణానంతర జీవితాన్ని కూడా అర్థం చేసుకోగలడు.

## బార్లీ నీళ్లతో బీపీ, షుగర్ కంట్రోల్ ఇంకా బోలెడు బెనిఫిట్స్ తెలిస్తే అసలే వదిలిపెట్టరు..!

ఎండలు మండిపోతున్నాయి. మండుతున్న ఎండలకు ఉక్కపోత, డీహైడ్రేషన్ వంటివి సమస్యలు ప్రతి ఒక్కరినీ ఇబ్బందిపెడుతుంటాయి. వేసవి తాపాన్ని తట్టుకునేందుకు ప్రజలు ఎక్కువగా చల్లనీ పానీయాలు, కొబ్బరి బోండాలు, నిమ్మకాయ నీళ్లు, మజ్జిగ వంటివి తీసుకుంటూ ఉంటారు. అయితే, వేసవిలో బార్లీ నీళ్లు కూడా అద్భుతంగా ఔషధంగా పనిచేస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఎండలకు శరీరంలో నీరు ఆవిరైపోయి డీహైడ్రేషన్ కు గురయ్యేవారికి బార్లీ నీరుతో ఉపశమనం కలుగుతుంది. యాంటి ఆక్సిడెంట్ లు, పోషకాలు బార్లీ నీటిలో అధికంగా ఉంటాయి. బార్లీ నిటి ఉపయోగాలేంటో ఇక్కడ తెలుసుకుందాం... బార్లీ వాటర్ చాలా హెల్దీ డ్రింక్ అంటున్నారు పోషకాహార నిపుణులు. ఇందులో ఫైబర్, పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ బార్లీనీరు జీర్ణ వ్యవస్థకి మంచి టానిక్‌లా పనిచేస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. బార్లీ నీటిలో శీతలీకరణ గుణాలు ఉన్నాయి. ఇది వేసవిలో శరీర ఉష్ణోగ్రతను కంట్రోల్ చేస్తుంది. బార్లీ వాటర్ చాలా హెల్దీ డ్రింక్ అంటున్నారు పోషకాహార నిపుణులు. ఇందులో ఫైబర్, పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ బార్లీనీరు జీర్ణ వ్యవస్థకి మంచి టానిక్‌లా పనిచేస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. బార్లీ నీటిలో శీతలీకరణ గుణాలు ఉన్నాయి. ఇది వేసవిలో శరీర ఉష్ణోగ్రతను కంట్రోల్ చేస్తుంది.

**1 / 5**

బార్లీ నీరు జీర్ణ సమస్యలకి ఓ టానిక్‌లా పనిచేస్తుంది. ఇందులోని ఫైబర్ కంటెంట్ జీర్ణవ్యవస్థని సరిచేస్తుంది. మలబద్ధకానికి మందులా పనిచేస్తుంది. బార్లీనీటిలో డైటరీ ఫైబర్ ఉంటుంది. కాబట్టి, ఇది గట్ ఫ్రెండ్లీ డ్రింక్ అని చెప్పొచ్చు. బార్లీ నీరు జీర్ణ సమస్యలకి ఓ టానిక్‌లా పనిచేస్తుంది. ఇందులోని ఫైబర్ కంటెంట్ జీర్ణవ్యవస్థని సరిచేస్తుంది. మలబద్ధకానికి మందులా పనిచేస్తుంది. బార్లీనీటిలో డైటరీ ఫైబర్ ఉంటుంది. కాబట్టి, ఇది గట్ ఫ్రెండ్లీ డ్రింక్ అని చెప్పొచ్చు.

**2 / 5**

బార్లీ నీటిలో ఫైబర్ తగిన మోతాదులో ఉండటం వలన రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ చేస్తుంది. కాబట్టి డయాబెటిస్ తో బాధపడేవారు బార్లీ నీటిని తాగడం వలన ఉపయోగాలే తప్ప ఎలాంటి హాని ఉండదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు..అధిక రక్తపోటు తో బాధ పడుతున్న వారికి కూడా బార్లీ నీరు తాగడం వలన హై బీపీని కంట్రోల్ చేస్తుంది. బార్లీ నీటిలో ఫైబర్ తగిన మోతాదులో ఉండటం వలన రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ చేస్తుంది. కాబట్టి డయాబెటిస్ తో బాధపడేవారు బార్లీ నీటిని తాగడం వలన ఉపయోగాలే తప్ప ఎలాంటి హాని ఉండదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు..అధిక రక్తపోటు తో బాధ పడుతున్న వారికి కూడా బార్లీ నీరు తాగడం వలన హై బీపీని కంట్రోల్ చేస్తుంది.

**3 / 5**

అధిక బరువుతో ఇబ్బంది పడుతున్న వారు బార్లీ నీరు తీసుకోవడం వలన అధిక బరువుని నియంత్రించవచ్చు. అంతేకాదు. బార్లీ నీరు తాగడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణక్రియ పనితీరు మరింత మెరుగుపడుతుంది. ఛాతీలో మంట ,గ్యాస్ సమస్యతో బాధ పడేవారికి ఈ బార్లీ నీటిని తాగితే కాస్త ఉపశమనం కలుగుతుంది. అధిక బరువుతో ఇబ్బంది పడుతున్న వారు బార్లీ నీరు తీసుకోవడం వలన అధిక బరువుని నియంత్రించవచ్చు. అంతేకాదు. బార్లీ నీరు తాగడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణక్రియ పనితీరు మరింత మెరుగుపడుతుంది. ఛాతీలో మంట ,గ్యాస్ సమస్యతో బాధ పడేవారికి ఈ బార్లీ నీటిని తాగితే కాస్త ఉపశమనం కలుగుతుంది.

# రాజస్థాన్‌లోని టోంక్.. ఫ్యామిలీ టూర్‌కి బెస్ట్.. ఏమి చూడాలంటే

జైపూర్ నగరానికి సమీపంలో ఉన్న ఒక చిన్న పట్టణం, టోంక్ రాజస్థాన్‌లోని అత్యంత ఆసక్తికరమైన ప్రదేశాలలో ఒకటి. పాత హవేలీలు, మసీదులకు ప్రసిద్ధి చెందింది. 17వ శతాబ్దంలో స్థాపించబడిన టోంక్ పట్టణం అనేక భవనాలు, మసీదులు. బ్రిటిష్ వలస భవనాలకు ఆతిథ్యమిచ్చింది. ఈ క్రాస్-సాంస్కృతిక పట్టణం రాజ్‌పుత్ భవనాలు, ముస్లిం వాస్తుశిల్పాల మిశ్రమం, ఇది ఈ పట్టణాన్ని ఇతరుల నుండి వేరు చేస్తుంది. సాంస్కృతిక వారసత్వం మరియు అద్భుతమైన నిర్మాణాలతో సమృద్ధిగా ఉన్న టోంక్ ప్రపంచం నలుమూలల నుండి పర్యాటకులను ఆకర్షిస్తుంది.హాతీ భాటా: టోంక్-సవాయి మాధోపూర్ హైవే నుండి 20-30 కిలోమీటర్ల దూరంలో హాథీ భాటా ఉంది. ఇది ఒకే రాయి నుండి చెక్కబడిన ఒక అద్భుతమైన ఏనుగు శిల్పం. ఇది చాలా ప్రసిద్ధ పర్యాటక ఆకర్షణ. సవాయి రామ్ సింగ్ పాలనలో రామ్ నాథ్ స్లాట్ దిన్ని నిర్మించారు. ఈ స్మారక చిహ్నం నల, దమయంతి కథను వివరించే శాసనాన్ని కలిగి ఉంది హాతీ భాటా: టోంక్-సవాయి మాధోపూర్ హైవే నుండి 20-30 కిలోమీటర్ల దూరంలో హాథీ భాటా ఉంది. ఇది ఒకే రాయి నుండి చెక్కబడిన ఒక అద్భుతమైన ఏనుగు శిల్పం. ఇది చాలా ప్రసిద్ధ పర్యాటక ఆకర్షణ. సవాయి రామ్ సింగ్ పాలనలో రామ్ నాథ్ స్లాట్ దిన్ని నిర్మించారు. ఈ స్మారక చిహ్నం నల, దమయంతి కథను వివరించే శాసనాన్ని కలిగి ఉంది.

1 / 5

బిసాల్డియో ఆలయం: టోంక్ నుండి 60-80 కిలోమీటర్ల దూరంలో ఉన్న బిసల్పూర్, 12వ శతాబ్దం చహమనా పాలకుడు విగ్రహరాజా %×ఎ% చేత స్థాపించబడింది. బిసల్ పూర్ గోకర్ణేశ్వర ఆలయం చాలా ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది. దీనిని బిసల్ డియోజి ఆలయం అని కూడా పిలుస్తారు. ఇది గోకర్ణ (శివుడు) భక్తుడైన విగ్రహరాజ నిర్మించబడింది. ఆలయం లోపలి గర్భగుడిలో శివలింగం ప్రతిష్టింపబడి ఉంటుంది. ఈ ఆలయంలో ఒక అర్ధగోళ గోపురం ఉంది. ఎనిమిది ఎత్తైన స్తంభాలపై పూల శిల్పాలు ఉన్నాయి.బిసాల్డియో ఆలయం: టోంక్ నుండి 60-80 కిలోమీటర్ల దూరంలో ఉన్న బిసల్పూర్, 12వ శతాబ్దం %ూ.ణ%.లో చహమనా పాలకుడు విగ్రహరాజా చేత స్థాపించబడింది. బిసల్ పూర్ గోకర్ణేశ్వర ఆలయం చాలా ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది. దీనిని బిసల్ డియోజి ఆలయం అని కూడా

2 / 5

డిగ్గీ కళ్యాంజీ దేవాలయం: 5600 సంవత్సరాల నాటి ఈ ఆలయం పురాతనమైన, క్రియాత్మకమైన హిందూ దేవాలయాలలో ఒకటి. విష్ణువు శ్రీ కళ్యాణజీ అవతారంలో ఇక్కడ కొలువై ఉన్నారు. వారి కష్టాల నుండి విముక్తి కోసం దేశం నలుమూలల నుండి ప్రజలు ఇక్కడకు వస్తారు. టోంక్ నుండి దాదాపు 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ఆలయం పురాతన కాలం నాటి నైపుణ్యానికి నిదర్శనం. ఆలయం శిఖరం 16 స్తంభాలతో నిలబడి అద్భుతమైన దృశ్యాన్ని అందిస్తుంది.డిగ్గీ కళ్యాంజీ దేవాలయం: 5600 సంవత్సరాల నాటి ఈ ఆలయం పురాతనమైన, క్రియాత్మకమైన హిందూ దేవాలయాలలో ఒకటి. విష్ణువు శ్రీ కళ్యాణజీ అవతారంలో ఇక్కడ కొలువై ఉన్నారు. వారి కష్టాల నుండి విముక్తి కోసం దేశం నలుమూలల నుండి ప్రజలు ఇక్కడకు వస్తారు. టోంక్ నుండి దాదాపు 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ఆలయం పురాతన కాలం నాటి నైపుణ్యానికి నిదర్శనం. ఆలయం శిఖరం 16 స్తంభాలతో నిలబడి అద్భుతమైన దృశ్యాన్ని అందిస్తుంది.

3 / 5

జలదేవి ఆలయం: ఇది ఆలయం రాజస్థాన్‌లోని టోంక్‌లోని తోడరైసింగ్ నగరానికి సమీపంలో ఉన్న బావాడి గ్రామంలో ఉంది. ఈ ఆలయం జల్?దేవికి అంకితం చేయబడిన 250 సంవత్సరాల పురాతనమైనదిగా చెబుతారు. జల్?దేవి విగ్రహం ఆలయంలో పెట్టడానికి ముందు సమీపంలోని బావిలో ఉండేదని స్థానికుల నమ్మకం. చైత్ర పూర్ణిమ సందర్భంగా, ఆలయంలో మూడు రోజుల పాటు జాతర జరుగుతుంది. ఇది ఈ ప్రదేశం ప్రత్యేక ఆకర్షణ.జలదేవి ఆలయం: ఇది ఆలయం రాజస్థాన్‌లోని టోంక్‌లోని తోడరైసింగ్ నగరానికి సమీపంలో ఉన్న బావాడి గ్రామంలో ఉంది. ఈ ఆలయం జల్?దేవికి అంకితం చేయబడిన 250 సంవత్సరాల పురాతనమైనదిగా చెబుతారు. జల్?దేవి విగ్రహం ఆలయంలో పెట్టడానికి ముందు సమీపంలోని బావిలో ఉండేదని స్థానికుల నమ్మకం. చైత్ర పూర్ణిమ సందర్భంగా, ఆలయంలో మూడు రోజుల పాటు జాతర జరుగుతుంది. ఇది ఈ ప్రదేశం ప్రత్యేక ఆకర్షణ.

4 / 5

హాదీ రాణి బావోరి: ఈ మెట్ల బావి 12వ శతాబ్దంలో నిర్మించబడిందని భావిస్తున్నారు. ఇది దీర్ఘచతురస్రాకారంలో పడమటి వైపున డబుల్-అంతస్తుల కారిడార్‌లతో ఉంటుంది. ఈ కారిడార్‌లలో ప్రతి ఒక్కటి వంపుతో కూడిన ద్వారంతో ఉంటుంది. బ్రహ్మ, గణేశ, మహిషాసురమర్దిని చిత్రాలు క్రింది అంతస్తులలో గూళ్ళలో ప్రతిష్టించబడ్డాయి. సూపర్ స్టార్లు అమితాబ్ బచ్చన్ , షారుఖ్ ఖాన్ నటించిన బాలీవుడ్ చిత్రం పహేలీలోని కొన్ని సన్నివేశాలను ఇక్కడ చిత్రీకరించారు. ఈ మెట్ల బావి టోంక్ నుండి 2 గంటల ప్రయాణంలో ఉంటుంది.హాదీ రాణి బావోరి: ఈ మెట్ల బావి 12వ శతాబ్దంలో నిర్మించబడిందని భావిస్తున్నారు. ఇది దీర్ఘచతురస్రాకారంలో పడమటి వైపున డబుల్-అంతస్తుల కారిడార్‌లతో ఉంటుంది. ఈ కారిడార్‌లలో ప్రతి ఒక్కటి వంపుతో కూడిన ద్వారంతో ఉంటుంది. బ్రహ్మ, గణేశ, మహిషాసురమర్దిని చిత్రాలు క్రింది అంతస్తులలో గూళ్ళలో ప్రతిష్టించబడ్డాయి. సూపర్ స్టార్లు అమితాబ్ బచ్చన్ , షారుఖ్ ఖాన్ నటించిన బాలీవుడ్ చిత్రం పహేలీలోని కొన్ని సన్నివేశాలను ఇక్కడ చిత్రీకరించారు. ఈ మెట్ల బావి టోంక్ నుండి 2 గంటల ప్రయాణంలో ఉంటుంది.

## సెకండ్ హ్యాండ్ కారు తీసుకొంటున్నారు
# ముందుగా ఇవి తెలుసుకోండి..!



సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు ఈ ముఖ్యమైన విషయాలను చెక్ చేసుకోండి. లేకుంటే మీరు పశ్చాత్తాపపడవలసి వస్తుంది. సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. లేకుంటే లక్షల్లో నష్టం వాటిల్లవచ్చు. ఈ టిప్స్ తెలుసుకొని ఆచరిస్తే సమస్య నుంచి బయటపడవచ్చు.సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు ఈ ముఖ్యమైన విషయాలను చెక్ చేసుకోండి. లేకుంటే మీరు పశ్చాత్తాపపడవలసి వస్తుంది. సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. లేకుంటే లక్షల్లో నష్టం వాటిల్లవచ్చు.సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు ఈ ముఖ్యమైన విషయాలను చెక్ చేసుకోండి. లేకుంటే మీరు పశ్చాత్తాపపడవలసి వస్తుంది. సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. లేకుంటే లక్షల్లో నష్టం వాటిల్లవచ్చు.

1 / 5

సెకండ్ హ్యాండ్ కొనుగోలు చేసే ముందు సర్వీస్ హిస్టరీ, ఇంటీరియర్, ఎక్స్‌టీరియర్, టైర్లు, ఇంజన్, ఫ్రేమింగ్, మైలేజ్, ఓడోమీటర్, టెస్ట్ డ్రైవ్, ఇంజిన్, ఇన్సూరెన్స్ పేపర్‌లు చెక్ చేసుకోవాలి.సెకండ్ హ్యాండ్ కొనుగోలు చేసే ముందు సర్వీస్ హిస్టరీ, ఇంటీరియర్, ఎక్స్‌టీరియర్, టైర్లు, ఇంజన్, ఫ్రేమింగ్, మైలేజ్, ఓడోమీటర్, టెస్ట్ డ్రైవ్, ఇంజిన్, ఇన్సూరెన్స్ పేపర్‌లు చెక్ చేసుకోవాలి.

2 / 5

మీకు నచ్చిన కారు కొన్న తర్వాత, మీరు దాని పరిస్థితిని తనిఖీ చేయాలి. లోపలి భాగాన్ని తనిఖీ చేయండి. బాడీతోపాటు ఫ్రేమింగ్ ఏమిటో క్షుణ్ణంగా పరిశీలించాలి. ఓడోమీటర్, టెస్ట్ డ్రైవ్, ఇంజిన్ కాకుండా, అన్ని ఇతర ముఖ్యమైన వాస్తవాలను తనిఖీ చేయాలి.మీకు నచ్చిన కారు కొన్న తర్వాత, మీరు దాని పరిస్థితిని తనిఖీ చేయాలి. లోపలి భాగాన్ని తనిఖీ చేయండి. బాడీతోపాటు ఫ్రేమింగ్ ఏమిటో క్షుణ్ణంగా పరిశీలించాలి. ఓడోమీటర్, టెస్ట్ డ్రైవ్, ఇంజిన్ కాకుండా, అన్ని ఇతర ముఖ్యమైన వాస్తవాలను తనిఖీ చేయాలి.

3 / 5

సర్వీస్ చరిత్రను తనిఖీ చేయడం మనం చాలాసార్లు మరచిపోతాం. దీనివల్ల భవిష్యత్తులో పెద్ద సమస్యలు తలెత్తుతాయి. కారు కొనడానికి వెళ్లినప్పుడు, ఖచ్చితంగా కారు సర్వీస్ చరిత్రను తనిఖీ చేయండి.సర్వీస్ చరిత్రను తనిఖీ చేయడం మనం చాలాసార్లు మరచిపోతాం. దీనివల్ల భవిష్యత్తులో పెద్ద సమస్యలు తలెత్తుతాయి. కారు కొనడానికి వెళ్లినప్పుడు, ఖచ్చితంగా కారు సర్వీస్ చరిత్రను తనిఖీ చేయండి.

4 / 5

ఇప్పటికే ఉన్న ఇన్సూరెన్స్ పేపర్లను క్షుణ్ణంగా తనిఖీ చేయండి. టెస్ట్ డ్రైవ్‌కు కూడా వెళ్లండి. గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో కారును నడపడానికి ప్రయత్నించండి. ఇవన్నీ చేస్తే మీరు మంచి సెకండ్ హ్యాండ్ కారును తీసుకోవచ్చు.ఇప్పటికే ఉన్న ఇన్సూరెన్స్ పేపర్లను క్షుణ్ణంగా తనిఖీ చేయండి. టెస్ట్ డ్రైవ్‌కు కూడా వెళ్లండి. గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో కారును నడపడానికి ప్రయత్నించండి. ఇవన్నీ చేస్తే మీరు మంచి సెకండ్ హ్యాండ్ కారును తీసుకోవచ్చు.

## ఈసారి ఇలా చేసి చూడండి
# మీ పిల్లలు కాకరకాయ రెసిపీని తప్పకుండా తింటారు

ఈసారి ఇలా చేసి చూడండి.. మీ పిల్లలు కాకరకాయ రెసిపీని తప్పకుండా తింటారు..! చిన్న పిల్లలు కాకరకాయ తినటానికి ఇష్టపడరని అనుకోవడం సాధారణం. కానీ సరైన పదార్థాలతో సరైన పద్ధతిలో తయారు చేస్తే పిల్లలు కూడా కాకరకాయను ఆసక్తిగా తింటారు. ఈ రుచికరమైన కాకరకాయ రెసిపీ ద్వారా చేదు తగ్గించి చిన్నారులకు అనుకూలంగా తింటారు. కానీ పిల్లలు అస్సలు తినరు. దీనికి కారణం పిల్లలకి చేదుగా ఉన్న ఈ కూర నచ్చకపోవడం. అయితే సరైన పదార్థాలు ఉపయోగించి రుచిగా తయారుచేస్తే.. చిన్న పిల్లలు కూడా ఇష్టంగా తింటారు. తేలికైన పద్ధతిలో తయారు చేస్తే కాకరకాయకు ఉన్న చేదు తక్కువై పిల్లలకు కూడా తినడానికి అనుకూలంగా ఉంటుంది. ఇప్పుడు ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం. మొదట కాకరకాయను బాగా కడగాలి. తర్వాత ఉప్పు వేసిన నీటిలో కొంతసేపు ఉంచాలి. ఇది కాకరకాయలో ఉండే చేదును కొంతమేర తగ్గిస్తుంది. ఆపై కాకరకాయ తొక్కను తీసి చిన్న గుండ్రని ముక్కలుగా కట్ చేసుకోవాలి. విత్తనాలను తీసేయాలి. తరువాత ఉల్లిపాయను కూడా కాకరకాయ పరిమాణానికి సమానంగా చిన్న ముక్కలుగా కోయాలి. ముక్కలు ఒకే సైజులో ఉండేలా చూసుకోవడం ముఖ్యం తద్వారా మిశ్రమం బాగా కలుస్తుంది. దీఇప్పుడు కాకరకాయ ముక్కలు, ఉల్లిపాయ ముక్కలను నీటిలో వేసి సుమారు రెండు నిమిషాలు మరిగించాలి. మరిగిన తర్వాత కాకరకాయ మెత్తబడుతుంది. వెంటనే గ్యాస్ ఆపి, మిశ్రమాన్ని పక్కకు పెట్టి చల్లబరచాలి. చల్లబడ్డాక ఒక పాన్ తీసుకుని అందులో నూనె వేసి బాగా వేడి చేయాలి. నూనె వేడయ్యాక కాకరకాయ ముక్కలు వేసి జీలకర్ర జత చేయాలి. కొద్దిగా పసుపు కూడా వేసి కలిపి మిశ్రమం నూనె పసుపు రంగులోకి మారే వరకు వేయించాలి. కాకరకాయ కూరను మరింత రుచిగా చెయ్యడానికి ఉడికించిన కాకరకాయ ముక్కలు, ఉల్లిపాయ ముక్కలు ఒక గిన్నెలో వేసుకొని కొంచెం నూనెలో మధ్య మంట మీద వేయించాలి. తర్వాత వేయించిన సోంపు పొడి, జీలకర్ర పొడి, కొత్తిమీర పేస్ట్, కారం కూడా వేసి కలపాలి. దీనివల్ల కూరకు మంచి వాసన వస్తుంది. ఇప్పుడు రుచికి సరిపడా ఉప్పు వేయాలి. కొంచెం అమ్చూర్ పొడి కూడా వేసి బాగా కలపాలి. అన్ని కలిసిన తర్వాత కొద్దిగా చక్కెర వేసి కలిపితే కాకరకాయ కొంచెం తియ్యగా కూడా ఉంటుందిఈసారి ఇలా చేసి చూడండి.. మీ పిల్లలు కాకరకాయ రెసిపీని తప్పకుండా తింటారు..! చిన్న పిల్లలు కాకరకాయ తినటానికి ఇష్టపడరని అనుకోవడం సాధారణం. కానీ సరైన పదార్థాలతో సరైన పద్ధతిలో తయారు చేస్తే పిల్లలు కూడా కాకరకాయను ఆసక్తిగా తింటారు. ఈ రుచికరమైన కాకరకాయ రెసిపీ ద్వారా చేదు తగ్గించి చిన్నారులకు అనుకూలంగా సులభంగా ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం. కాకరకాయను పెద్దలు మాత్రమే ఇష్టంగా తింటారు. కానీ పిల్లలు అస్సలు తినరు. దీనికి కారణం పిల్లలకి చేదుగా ఉన్న ఈ కూర నచ్చకపోవడం. అయితే సరైన పదార్థాలు ఉపయోగించి రుచిగా తయారుచేస్తే.. చిన్న పిల్లలు కూడా ఇష్టంగా తింటారు. తేలికైన పద్ధతిలో తయారు చేస్తే కాకరకాయకు ఉన్న చేదు తక్కువై పిల్లలకు కూడా తినడానికి అనుకూలంగా ఉంటుంది. ఇప్పుడు ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం. మొదట కాకరకాయను బాగా కడగాలి.

# కొత్త ట్యాక్స్ స్లాబ్స్ ఇవే!

## మీ జీతంపై ఎంత పన్ను పడుతుందో తెలుసుకోండి!

ప్రతి ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో ఉద్యోగులను వేధించే అతిపెద్ద ప్రశ్న.. "పాత పన్ను విధానం బాగుంటుందా లేక కొత్త పన్ను విధానం ఎంచుకోవాలా". 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం కొన్ని కీలక మార్పులు చేసింది. ఈ నేపథ్యంలో, మీ ఆదాయంపై తక్కువ పన్ను పడాలంటే మీరు ఏ మార్గాన్ని ఎంచుకోవాలో నిర్ణయించుకోవడానికి సరైన ఇన్ కమ్ ట్యాక్స్ కాలిక్యులేటర్ అవసరం. ఈ కథనంలో ఆ రెండింటి మధ్య ఉన్న వ్యత్యాసాలను సులభంగా అర్థం చేసుకుందాం.2026 పన్ను నిబంధనల్లో కొత్త మార్పులేంటి?ఏప్రిల్ 1, 2026 నుండి అమల్లోకి వచ్చిన కొత్త నిబంధనల ప్రకారం, జీతాలు తీసుకునే ఉద్యోగులకు కొన్ని అదనపు ప్రయోజనాలు లభించాయి.హెచ్ఆర్ఏ : మరిన్ని నగరాల్లో ఇంటి అద్దె భత్యంపై పన్ను మినహాయింపు పరిమితిని పెంచారు.మీల్ కార్డులు: సోడెక్సో వంటి మీల్ కార్డులపై ఇచ్చే పన్ను ప్రయోజనాలు పెరిగాయి.స్టాండర్డ్ డిడక్షన్: కొత్త పన్ను విధానంలో స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.50,000 నుండి రూ.75,000కు పెంచడం ఒక పెద్ద ఊరట.పాత పన్ను విధానం : పెట్టుబడులే కీలకంమీరు ఎల్ఐసీ , పీపీఎఫ్ , ఈఎల్ఎస్ఎస్ వంటి పథకాల్లో భారీగా పెట్టుబడులు పెడుతుంటే పాత విధానమే మీకు మేలు చేస్తుంది.

ఇందులో సెక్షన్ 80జ కింద రూ.1.5 లక్షల వరకు, అలాగే మెడికల్ ఇన్సూరెన్స్ (80), హోమ్ లోన్ వడ్డీ, హెచ్ఆర్ఏ వంటి అనేక మినహాయింపులు పొందవచ్చు. మీ పెట్టుబడులు , మినహాయింపులు రూ.3 లక్షలు దాటితేనే ఈ విధానం లాభదాయకంగా ఉంటుంది.కొత్త పన్ను విధానం సరళం , తక్కువ రేట్లుఎలాంటి పెట్టుబడులు లేని వారికి, పన్ను ఫైలింగ్ తలనొప్పి వద్దు అనుకునే వారికి కొత్త విధానం బెస్ట్. ఇందులో పన్ను రేట్లు చాలా తక్కువగా ఉంటాయి. కొత్త ట్యాక్స్ స్లాబ్స్ (2026) ప్రకారం..రూ.4 లక్షల వరకు.. పన్ను లేదురూ.4-రూ.8.. 5%రూ.8-రూ.12.. 10%రూ.12-రూ.16రూ..15%రూ.16-రూ.20రూ.. 20%రూ.20రూ-రూ.24.. 25%రూ.24 లక్షల పైన.. 30% రిబేట్ ప్రయోజనాల వల్ల రూ.12 లక్షల వరకు ఆదాయం ఉన్నవారు కొత్త విధానంలో అసలు పన్ను కట్టాల్సిన పని లేదు.ఏ జీతానికి ఏది బెస్ట్రూ.15 లక్షల ఆదాయం: సాధారణంగా కొత్త విధానంలోనే పన్ను తక్కువ పడుతుంది. మీరు రూ.3 లక్షల పైన డిడక్షన్స్ చూపిస్తేనే పాతది మేలు.రూ.30 లక్షల ఆదాయం: ఇక్కడ మీ సేవింగ్స్ అలవాట్లపై ఆధారపడి ఉంటుంది. పాత విధానంలో గరిష్ట మినహాయింపులు పొందితే పన్ను ఆదా చేయవచ్చు, లేదంటే కొత్తదే సులభం.రూ.50 లక్షల పైన: అధిక ఆదాయం ఉన్నవారికి కొత్త విధానంలో సర్‌చార్జ్ తక్కువగా ఉండటం ఒక అడ్వాంటేజ్.చివరగా చెప్పాలంటే అందరికీ ఒకే విధానం సరిపోదు. మీ దగ్గర హోమ్ లోన్ ఉండి, ఇన్సూరెన్స్ , ఇతర సేవింగ్స్ ఎక్కువగా ఉంటే పాత విధానం వైపు మొగ్గు చూపండి. ఏ టెన్షన్ లేకుండా ఎక్కువ జీతం చేతికి రావాలి అనుకుంటే కొత్త విధానం ఎంచుకోండి. పన్ను ఫైల్ చేసే ముందు ఖచ్చితంగా ఆన్‌లైన్ ఇన్ కమ్ ట్యాక్స్ కాలిక్యులేటర్ ఉపయోగించి రెండు పద్ధతుల్లో పన్నును లెక్కించుకుని, మీకు ఏది తక్కువగా ఉంటే దాన్నే ఫైనల్ చేయండి. సరైన ప్లానింగ్ ఉంటేనే మీ కష్టార్జితాన్ని పన్ను రూపంలో వృధా కాకుండా కాపాడుకోగలరు.

# ఒరాకిల్‌లో ఉద్యోగం పోయింది కానీ దర్జాగా బతుకుతున్నాడు!

## ఈ టెక్కీ ప్లానింగ్ మామూలుగా లేదుగా!

సాఫ్ట్‌వేర్ రంగంలో లక్షల్లో జీతాలు ఉన్నా ఎప్పుడు ఏ ఉద్యోగం ఊడుతుందో తెలియని పరిస్థితి. ఇటీవల అమెజాన్, టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థలే వేల సంఖ్యలో ఉద్యోగులను తొలగించాయి. తాజాగా ప్రపంచ ప్రఖ్యాత టెక్ సంస్థ ఒరాకిల్ దాదాపు 30,000 మందిని ఇంటికి పంపించేసింది. ఇందులో మన భారతీయులే 12,000 మంది ఉండటం గమనార్హం. తెల్లవారుజామున 6 గంటలకు మెయిల్ చూస్తే.. "ఈరోజే మీకు ఆఖరి రోజు" అని ఉండటం ఎవరికైనా గుండె ఆగినంత పనే. కానీ, బెంగళూరు లో పనిచేసే ఒక ఒరాకిల్ ఉద్యోగి మాత్రం ఈ విషాదాన్ని ఎంతో ధైర్యంగా ఎదుర్కొన్నాడు. అతని కథ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.భయం లేదు.. బాధ లేదు.. అంతా ప్లానింగ్!నాయక్ సత్య అనే వ్యక్తి తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో తన స్నేహితుడి కథను పంచుకున్నారు. అతని స్నేహితుడు బెంగళూరులో ఒరాకిల్ సంస్థలో పనిచేసేవాడు. లేఆఫ్స్‌లో భాగంగా అతనికి కూడా పింక్ స్లిప్ అందింది. సాధారణంగా ఇలాంటి సమయంలో ఎవరైనా డిప్రెషన్‌లోకి వెళ్తారు లేదా సోషల్ మీడియాలో తమ బాధను వెళ్లగక్కుతారు. కానీ, ఇతను మాత్రం ప్రశాంతంగా తన సామాన్లు సర్దుకుని సొంతూరు భువనేశ్వర్‌కు బయలుదేరాడు. దానికి కారణం అతను ముందుగానే చేసుకున్న పక్కా ఫైనాన్షియల్ ప్లానింగ్.ఫిక్స్‌డ్ డిపాజిట్లే అండగా నిలిచాయిచాలామంది ఐటీ ఉద్యోగులు ఇన్ ఫ్లుయెన్సర్ల మాటలు విని స్టాక్ మార్కెట్లు, ఎస్ఐపీ ల వెంట పడుతుంటారు. కానీ, ఇతను మాత్రం పాత కాలపు పద్ధతిలో ఫిక్స్‌డ్ డిపాజిట్లనే నమ్ముకున్నాడు. తన తల్లిదండ్రులు, భార్య, బిడ్డ పేర్ల మీద తలా రూ. 15 లక్షలు ఎఫ్‌డీ చేశాడు. తన సొంత పేరు మీద మరో రూ. 30 లక్షలు డిపాజిట్ చేశాడు. ఈ మొత్తానికి వడ్డీ రూపంలోనే అతనికి నెలకు రూ. 45,000 వస్తోంది. అంటే ఉద్యోగం లేకపోయినా ఇల్లు గడవడానికి అతనికి ఎలాంటి ఇబ్బందీ లేదు. ఉచ్చులో పడలేదుబెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం రాగానే చాలామంది చేసే తప్పు.. హోమ్ లోన్ తీసుకుని కోట్లు పెట్టి ఇల్లు కొనడం. కానీ, ఇతను ఆ పని చేయలేదు. బెంగళూరు లో అనవసరంగా అప్పులు చేసి ఆస్తులు కొనకపోవడం వల్ల అతనికి ఇప్పుడు ఈఎంఐలు కట్టాల్సిన టెన్షన్ లేదు. ప్రస్తుతం తన సొంత ఊరిలో ఖాళీగా ఉండకుండా అతనే కారు నడుపుతూ ఊబర్ డ్రైవర్‌గా మారాడు. డ్రైవింగ్

ద్వారా వచ్చే ఆదాయం, బ్యాంకు వడ్డీలు కలిపి అతను ఇప్పుడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా ఉన్నప్పటి కంటే ఎక్కువ ప్రశాంతంగా ఉన్నాడు.మనం నేర్చుకోవాల్సిన పాఠం ఏంటిప్రైవేట్ కంపెనీల్లో చేతి నిండా జీతం వస్తున్నప్పుడు విచ్చలవిడిగా ఖర్చు చేయకుండా, భవిష్యత్తు కోసం కొంత మొత్తాన్ని పొదుపు చేయాలి. ముఖ్యంగా స్థిరమైన ఆదాయం ఇచ్చే పథకాల్లో పెట్టుబడి పెట్టడం వల్ల ఇలాంటి కష్టకాలంలో ఎవరిపైనా ఆధారపడకుండా ఉండొచ్చు. క్రమశిక్షణతో కూడిన పెట్టుబడి, అనవసరమైన అప్పులు చేయకపోవడమే ఈ ఐటీ ఉద్యోగి నేర్పిన గొప్ప పాఠం.మొత్తంగా చెప్పాలంటే, ఉద్యోగం అనేది జీవితంలో ఒక భాగం మాత్రమే. అదే జీవితం కాదు. బెంగళూరు లోని ఈ ఐటీ ఉద్యోగి లాగా మనం కూడా ఆర్థికంగా బలంగా ఉంటే.. ఎలాంటి సవాళ్లనైనా నవ్వుతూ ఎదుర్కోవచ్చు. మీరు ఎంత సంపాదిస్తున్నారు అన్నది కాదు, ఎంత పొదుపు చేస్తున్నారు అన్నదే మీ భవిష్యత్తును నిర్ణయిస్తుంది.

# 45 లీటర్ల ట్యాంక్‌కు 52 లీటర్ల పెట్రోల్ బిల్లు

## పెట్రోల్ బంక్ స్కామ్‌తో షాకైన యజమాని

అసలు నిజం ఏమిటంటే.. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో జరిగిన ఈ సంఘటన వినియోగదారుల హక్కులకు సంబంధించిన ఒక తీవ్రమైన మోసాన్ని వెలుగులోకి తెచ్చింది. వాహన తయారీ సంస్థ అధికారికంగా ధృవీకరించిన 45 లీటర్ల గరిష్ట సామర్థ్యం ఉన్న సరికొత్త వోక్స్‌వ్యాగన్ వర్టస్ కారులో ఏకంగా 52 లీటర్ల ఇంధనం పట్టిందని బిల్లు ఇవ్వడం భౌతిక నియమాలకు పూర్తిగా విరుద్ధం. కారు యజమాని చరణ్ సింగ్ ఈ అసాధ్యమైన రీడింగ్‌ను గమనించి వెంటనే స్పందించడం, కంపెనీ ప్రతినిధిని పిలిపించి సాంకేతిక ఆధారాలతో నిలదీయడం ఈ కేసులో కీలకమైన మలుపుగా మారింది. పెట్రోల్ పంప్ సిబ్బంది ఇంధనాన్ని రెండు విడతలుగా నింపే ప్రక్రియను ఎంచుకోవడం వెనుక డిస్పెన్సింగ్ మిషన్ సాఫ్ట్‌వేర్‌ను లేదా రీడింగ్‌ను తారుమారు చేసే (చిప్ ట్యాంపరింగ్) వ్యూహం దాగి ఉండే అవకాశం ఉంది. స్థానిక తూనికలు, కొలతల అధికారుల కుమ్మక్కుతోనే ఈ తరహా వ్యవస్థీకృత దోపిడీ సాగుతోందని బాధితుడు చేసిన ఆరోపణ తీవ్రమైనది, అందుకే జిల్లా యంత్రాంగం రంగంలోకి దిగి తక్షణ విచారణకు ఆదేశించింది. ఇలాంటి మోసాల బారిన పడకుండా ఉండటానికి వాహనదారులు ఎల్లప్పుడూ అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలి. పెట్రోల్ బంక్‌కు వెళ్లినప్పుడు కేవలం మీటర్ '0' (జీరో) దగ్గర ప్రారంభమైందా లేదా అనేది మాత్రమే కాకుండా, ఇంధనం లీటరు ధర మరియు డెన్సిటీ రీడింగ్‌లు కూడా సరిగ్గా ఉన్నాయో లేదో గమనించాలి. ఇంధనాన్ని రెండు విడతలుగా నింపుతామని అటెండెంట్లు చెబితే దానికి అస్సలు అంగీకరించకూడదు. ఒకవేళ మధ్యలో ప్రక్రియ ఆగిపోతే, మీటరును మళ్లీ మొదటి నుండి అంటే సున్నా నుంచే ప్రారంభించమని పట్టుబట్టాలి. పొట్టి కారే కానీ చాలా గట్టిదండి బాబూ.. లైట్ తీసుకున్న వాళ్లే ఇప్పుడు ఎగబడి కొంటున్నారు అలాగే, సాధారణంగా మోసపూరిత సాఫ్ట్‌వేర్ సెట్టింగులు రూ.500, రూ. 1000, రూ. 2000 వంటి రౌండ్ ఫిగర్ మొత్తాలకు అనుగుణంగా ట్యాంపర్ అయ్యే అవకాశం ఎక్కువ కాబట్టి, ఎల్లప్పుడూ రూ.510, రూ.1030 వంటి భిన్నమైన మొత్తాలకు లేదా లీటర్ల లెక్కన ఇంధనాన్ని నింపడం సురక్షితం. ఒకవేళ ఇంధన పరిమాణంపై ఏదైనా బలమైన అనుమానైతే వస్తే, ప్రతి పెట్రోల్ బంక్‌లోనూ అందుబాటులో ఉండే ప్రభుత్వ గుర్తింపు పొందిన 5-లీటర్ల కోనికల్ జార్ (కొల పాత్ర) ద్వారా ఇంధనాన్ని కొలిపించి తనిఖీ చేసే చట్టపరమైన హక్కు వినియోగదారునికి ఉంది. చరణ్ సింగ్ లాగా ధైర్యంగా ప్రశ్నించి, అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పుడే ఇలాంటి లీటర్ల దోపిడీకి అడ్డుకట్ట పడుతుంది. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ

విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# పాకిస్తాన్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలియాలి

## రాజనాథ్ సింగ్ మాస్ వార్నింగ్..ఎందుకంటే..

భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్థాన్‌కు అత్యంత కఠినమైన హెచ్చరిక జారీ చేశారు. పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ.. పాకిస్థాన్ గనుక పశ్చిమ బెంగాల్ వైపు కన్నెత్తి చూసినా లేదా భారతదేశ ప్రాదేశిక సమగ్రతకు భంగం కలిగించాలని ప్రయత్నించినా, ఆ దేశం మరిన్ని ముక్కలుగా విడిపోయే ప్రమాదం ఉందని స్పష్టం చేశారు. 1971 యుద్ధంలో పాకిస్థాన్ విడిపోయి బంగ్లాదేశ్ ఏర్పడిన చారిత్రక ఉదాహరణను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాజ్‌నాథ్ సింగ్ తన ప్రసంగంలో ప్రధానంగా పాకిస్థాన్ ఉగ్రవాద విధానాలను తప్పుబట్టారు. భారతదేశం ఎప్పుడూ పొరుగు దేశాలతో శాంతిని కోరుకుంటుందని, అయితే మన దేశ భద్రతకు ముప్పు వాటిల్లితే మాత్రం ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పారు. గతంలో పాకిస్థాన్ ఒకసారి విభజనకు గురైంది, ఒకవేళ వారు తమ పద్ధతి మార్చుకోకుండా బెంగాల్‌ను లేదా భారతదేశంలోని ఇతర ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుంటే.. వారు మళ్లీ అంతర్గత విభజనలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. ఇది కేవలం మాటలు మాత్రమే కాదని, భారత సైన్యం ఎలాంటి సవాలునైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉందనే సంకేతాన్ని ఆయన పంపారు.ఈ సందర్భంగా ఆయన పశ్చిమ బెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా విమర్శలు గుప్పించారు. సరిహద్దు రాష్ట్రమైన బెంగాల్‌లో చొరబాట్లు, జాతీయ భద్రతకు సంబంధించిన అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించడం లేదని ఆయన ఆరోపించారు. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం దేశ సరిహద్దులను పటిష్టం చేసిందని, ఉగ్రవాదాన్ని ఏ రూపంలోనైనా అణచివేయడానికి కట్టుబడి ఉందని రాజ్‌నాథ్ సింగ్ పునరుద్ఘాటించారు. పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ గురించి కూడా ఆయన ప్రస్తావిస్తూ.. అది ఎప్పటికీ భారతదేశంలో అంతర్భాగమేనని, అక్కడి ప్రజలే త్వరలో భారత్‌లో చేరాలని కోరుకుంటారని ధీమా వ్యక్తం చేశారు.ఇరాన్ యుద్ధం వేళ పాకిస్తాన్ కవ్వింపు చర్యలు.. ఇండియా మీద దాడులు చేస్తామంటూ సంచలన వ్యాఖ్యలు..ఇరాన్ యుద్ధం వేళ పాకిస్తాన్ కవ్వింపు చర్యలు.. ఇండియా మీద దాడులు చేస్తామంటూ సంచలన వ్యాఖ్యలు..ముర్షిదాబాద్ వంటి సరిహద్దు జిల్లాల్లో చొరబాటుదారుల సమస్య తీవ్రంగా ఉందని, దీనివల్ల స్థానిక జనాభా సమతుల్యత దెబ్బతింటోందని రాజ్‌నాథ్ ఆందోళన వ్యక్తం చేశారు. దేశ ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలకే రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఆయన విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ఇప్పుడు శక్తివంతమైన దేశంగా ఎదిగిందని, ప్రపంచ దేశాలన్నీ మన వైపు చూస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఏ దేశమైనా మనల్ని రెచ్చగొట్టాలని చూస్తే, వారికి తగిన సమాధానం చెప్పే శక్తి మన సైన్యానికి ఉందని ఆయన స్పష్టం చేశారు. తన భూభాగం నుండి సాగుతున్న ఉగ్రవాదాన్ని అరికట్టకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. భారత సరిహద్దుల రక్షణ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, ప్రతి అంగుళం భూమిని కాపాడుకుంటామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ ప్రసంగం ద్వారా ఆయన అటు అంతర్జాతీయంగా పాకిస్థాన్‌కు ఘాటైన హెచ్చరికను పంపడంతో పాటు, ఇటు దేశీయంగా జాతీయ భద్రత అంశంపై బీజేపీ పట్టును మరోసారి చాటిచెప్పారు. బెంగాల్ ప్రజలు దేశ రక్షణలో కీలక పాత్ర పోషించాలని, దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూసే శక్తులకు బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

# అద్దె ఎంత పెరిగినా అక్కడే ఉంటాం!

## ఫ్రెండ్స్ కోసం లక్షలు వదులుకుంటున్న బెంగళూరు కపుల్!

సాధారణంగా ఎక్కడైనా అద్దె భారీగా పెరిగితే వెంటనే మరో తక్కువ రేటు ఉన్న ఇంటి కోసం వెతుకుతాం. కానీ బెంగళూరు లో మాత్రం సీన్ రివర్స్ అవుతోంది. అద్దె 30 శాతం పెరిగినా సరే, పాత ఇంటిని లేదా పాత అపార్ట్‌మెంట్‌ను వదిలి వెళ్లడానికి చాలా మంది ఇష్టపడటం లేదు. తాజాగా ఒక ఐటీ జంట తీసుకున్న నిర్ణయం ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది. డబ్బు కంటే సోషల్ లైఫ్, స్నేహాలే ముఖ్యమని వారు నిరూపిస్తున్నారు.అసలు ఏం జరిగిందిబెంగళూరులో నివసించే ఒక ఐటీ దంపతులు గతంలో నెలకు రూ. 57,000 అద్దె చెల్లించేవారు. అయితే ఇటీవల అదే గేటెడ్ కమ్యూనిటీలో అద్దెలు పెరగడంతో, వారు ఉంటున్న ఫ్లాట్ యజమాని అద్దె పెంచాడు. దాంతో వారు అదే సొసైటీలో మరో ఫ్లాట్‌ను వెతుక్కున్నారు. కానీ ఆ కొత్త ఫ్లాట్ అద్దె ఏకంగా రూ. 75,000! అంటే పాత అద్దె కంటే దాదాపు 30 శాతం ఎక్కువ. కేవలం తమ స్నేహితులకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ఆ జంట అంత భారీ మొత్తాన్ని చెల్లించడానికి సిద్ధపడ్డారు.ఫ్రెండ్స్ అంటే

ఫ్యామిలీతో సమానంఈ నిర్ణయం వెనుక బలమైన ఎమోషనల్ కారణాలు ఉన్నాయని వారు చెబుతున్నారు. "మేము ఇక్కడ చాలా కాలంగా ఉంటున్నాం. ఇక్కడ ఉన్న వారంతా మాకు ఫ్యామిలీ మెంబర్స్ లాంటి వారు. మా పిల్లలకు ఇక్కడే మంచి స్నేహితులు ఉన్నారు. అత్యవసర సమయంలో లేదా మా పిల్లలను ఎవరి దగ్గరైనా వదిలి వెళ్లాల్సి వస్తే, వీరు మాకు కొండంత అండగా ఉంటారు" అని ఆ దంపతులు అభిప్రాయపడ్డారు. కొత్త చోటుకి వెళ్తే ఇలాంటి సపోర్ట్ సిస్టమ్ దొరకడం కష్టమని వారు భావిస్తున్నారు.మనీ వర్సెస్ మెంటల్ పీస్సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ రెడ్డిట్ లో ఈ విషయంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. కొందరు ఇది ఆర్థికంగా తెలివైన నిర్ణయం కాదని అంటుంటే, మరికొందరు మాత్రం దీన్ని సమర్థిస్తున్నారు. "ఒక స్టేజ్ దాటిన తర్వాత కేవలం డబ్బు గురించి ఆలోచించడం మానేసి మనశ్శాంతికి ప్రాధాన్యత ఇస్తాం" అని ఒక నెటిజన్ కామెంట్ చేశారు. ముఖ్యంగా భార్యాభర్తలిద్దరూ ఉద్యోగస్తులైతే, తమ పిల్లల భద్రత కోసం ఇలాంటి తెలిసిన పరిసరాల్లో ఉండటమే మేలని ఎక్కువ మంది భావిస్తున్నారు.రెంట్ వర్సెస్ ఈఎంఐ ఆర్థిక కోణంలో చూసినా ఇది అంత నష్టదాయకం కాకపోవచ్చని కొందరి వాదన. ప్రస్తుతం బెంగళూరులో రూ. 75,000 అద్దె ఉన్న ఫ్లాట్ కొనాలంటే కనీసం నెలకు రూ. 2 లక్షల ఈఎంఐ కట్టాల్సి ఉంటుంది. దానికంటే అద్దెకు ఉండటమే బెటర్ అని వారు లెక్కలు వేస్తున్నారు. ఒకవేళ ఆ దంపతుల ఆదాయం నెలకు రూ. 8-9 లక్షల వరకు ఉంటే, ఈ 75 వేల అద్దె వారిపై పెద్దగా ప్రభావం చూపదని విశ్లేషకులు చెబుతున్నారు. ఏది ఏమైనా, మారుతున్న కాలంలో నగర జీవుల ప్రాధాన్యతలు మారుతున్నాయనడానికి ఈ బెంగళూరు జంట కథ ఒక ఉదాహరణగా నిలుస్తోంది.

# ఆఫర్ 80 లక్షలు.. చేతికి వచ్చేది 40..లక్షలు..

## మిగతాది ఏమైందో తెలిస్తే నవ్వు ఆపుకోలేరు!

సాధారణంగా ఐఐఎం లాంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులకు కోట్లల్లో ప్యాకేజీలు రావడం మనం చూస్తుంటాం. రీసెంట్ గా ఒక ఆఫ్రికన్ కంపెనీ ఐఐఎం కలకత్తా విద్యార్థులకు రూ. 80 లక్షల భారీ వార్షిక వేతనాన్ని ఆఫర్ చేసింది. వినడానికి ఇది ఎంతో గొప్పగా అనిపించినా దాని వెనుక ఉన్న అసలు ట్విస్ట్ తెలిస్తే మాత్రం ఎవరైనా అవాక్కవ్వాల్సిందే. ప్రస్తుతం ఈ స్టోరీ సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో ఉంది.అసలు విషయం ఏంటంటేపాపులర్ పాడ్‌కాస్టర్ కుశాల్ లోధా.. ప్రముఖ ఎంట్రప్రెన్యూర్ అమన్ దత్తర్వాల్‌తో జరిపిన సంభాషణలో ఈ విషయాన్ని బయటపెట్టారు. ఐఐఎం కలకత్తా ప్లేస్‌మెంట్స్ సమయంలో ఒక ఆఫ్రికన్ కంపెనీ రూ. 80 లక్షల సీటీసీ ఆఫర్ చేసింది. అయితే, ఆ 80 లక్షల్లో కేవలం 40 లక్షలు మాత్రమే ఫిక్స్‌డ్ శాలరీ అని, మిగిలిన 40 లక్షలు 'కిడ్నాపింగ్ ఇన్సూరెన్స్' కోసం కేటాయించారని ఆయన చెప్పారు. అంటే ఒకవేళ సదరు ఉద్యోగిని

ఎవరైనా కిడ్నాప్ చేస్తే, ఆ డబ్బును విమోచన క్రయధనం కింద చెల్లించడానికి కంపెనీ ముందే పక్కన పెడుతుందన్నమాట!సీటీసీ వర్సెస్ ఇన్ హ్యాండ్ శాలరీచాలా కంపెనీలు తమ ప్యాకేజీని పేపర్ మీద చాలా ఎక్కువగా చూపిస్తాయి. దీన్నే 'సీటీసీ' లేదా కాస్ట్ టు కంపెనీ అంటారు. కానీ, చేతికి వచ్చే సరికి ఆ మొత్తం సగానికి తగ్గిపోతుంటుంది. ఈ కిడ్నాపింగ్ ఇన్సూరెన్స్ వ్యవహారంపై కుశాల్ లోధా స్పందిస్తూ.. "ఇదొక రకమైన స్కామ్ లాంటిదే. ఆ దేశాల్లో కిడ్నాప్‌లు చాలా కామన్ కాబట్టి కంపెనీలు ఇలాంటి జాగ్రత్తలు తీసుకుంటాయి. కానీ దాన్ని కూడా శాలరీ ప్యాకేజీలో కలపడమే విడ్డూరం" అని పేర్కొన్నారు.నెటిజన్ల ఫన్నీ రియాక్షన్స్ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. "అల్లీస్ట్ వాళ్ళ దేశంలో న్యాయవ్యవస్థ బాలేదని నిజాయితీగా ఒప్పుకున్నారు" అని ఒకరు కామెంట్ చేయగా, మరొకరు "మరి కిడ్నాపర్లు 41 లక్షలు డిమాండ్ చేస్తే.. ఆ అదనపు లక్షను వచ్చే ఏడాది శాలరీలో క్లెయిమ్ చేసుకోవచ్చా" అంటూ జోకులు పేలుస్తున్నారు. మరికొందరైతే "మన ఫ్రెండ్స్ తోనే కిడ్నాప్ చేయించుకుని, ఆ 40 లక్షలు కొట్టేయొచ్చు కదా" అంటూ ఫన్నీ సలహాలు ఇస్తున్నారు.టోలారం గ్రూప్ పేరు ప్రముఖంగా వినిపిస్తోందిఈ వింత ఆఫర్ ఇచ్చిన కంపెనీ 'టోలారం గ్రూప్' అయి ఉండొచ్చని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. కేవలం ఐఐఎం మాత్రమే కాకుండా, కొన్ని ఇంజనీరింగ్ కాలేజీల్లో కూడా ఈ కంపెనీ ఇలాంటి వింతైన ప్యాకేజీ స్ట్రక్చర్ ను ఫాలో అవుతుందని నెటిజన్లు చెబుతున్నారు. ఏది ఏమైనా, ఉద్యోగంలో చేరే ముందు కేవలం పెద్ద అంకెలను చూసి మోసపోకుండా, ఇన్ హ్యాండ్ శాలరీ ఎంతో తెలుసుకోవడం చాలా ముఖ్యం అని ఈ ఘటన మరోసారి నిరూపించింది.

# హైదరాబాద్‌లో రూ.64.35 లక్షల డ్రగ్స్ స్వాధీనం

హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో భారీ మొత్తంలో డ్రగ్స్ పట్టుకున్నారు. చిలకలగూడ, ఆదిభట్ల, సనత్ నగర్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి, రూ.64.35 లక్షల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసు వివరాలను టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ వెల్లడించారు.ఈ ఆపరేషన్‌లో డ్రగ్స్‌తో పాటు రూ.50,000 నగదు, ద్విచక్ర వాహనం, మొబైల్ ఫోన్లను సీజ్ చేసినట్లు తెలిపారు. నిందితులు గతంలో ఉద్యోగాలు చేశారని, ఆ తర్వాత టైల్స్ వ్యాపారం నిర్వహించినట్లు చెప్పారు. ఈ వ్యాపారంలో నష్టం రావడంతో ఆ తర్వాత డ్రగ్స్ వ్యాపారంలోకి వచ్చారని చెప్పారు.

# 'స్పిరిట్' సందడి.. చారిత్రాత్మక థియేటర్‌లో ప్రభాస్ షూటింగ్, అభిమానుల హడావిడి!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రాల్లో 'స్పిరిట్' ఒకటి. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌పై ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రభాస్ కెరీర్‌లోనే అత్యంత ఇంటెన్స్ పాత్రల్లో ఒకటిగా భావిస్తున్న ఈ చిత్రంలో ఆయన పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతుండగా, తాజా షెడ్యూల్ హైదరాబాద్‌లో ప్రారంభం కావడం అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. సినిమా తాజా షెడ్యూల్ కోసం చిత్రబృందం హైదరాబాద్‌లోని బాలానగర్ ప్రాంతంలో ఉన్న ప్రసిద్ధ విమల్ థియేటర్‌ను ఎంపిక చేసింది. దాదాపు నాలుగు దశాబ్దాలకుపైగా చరిత్ర కలిగిన ఈ థియేటర్ నగరంలోని ప్రముఖ సింగిల్ స్క్రీన్ థియేటర్లలో ఒకటిగా గుర్తింపు పొందింది. ఎన్నో సూపర్ హిట్ సినిమాలకు సాక్ష్యంగా నిలిచిన ఈ థియేటర్ ఇప్పుడు 'స్పిరిట్' షూటింగ్‌కు వేదికగా మారింది. ఈ ప్రత్యేక షెడ్యూల్‌లో కీలకమైన సన్నివేశాలను చిత్రీకరించనున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్ కూడా ఈ షూట్‌లో పాల్గొననున్నారని సమాచారం. ఆయన థియేటర్‌కు రానున్నారనే వార్త బయటకు రావడంతో అభిమానులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుంటున్నారు. షూటింగ్ ప్రదేశం చుట్టూ అభిమానుల రద్దీ పెరగడంతో చిత్ర యూనిట్ ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసింది. పోలీసుల సహకారంతో జనసందోహాన్ని నియంత్రించే చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. 'స్పిరిట్' చిత్రాన్ని సందీప్ రెడ్డి వంగా తన కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా రూపొందిస్తున్నారు. యాక్షన్, ఎమోషన్, క్రైమ్ డ్రామా అంశాల కలయికతో ఈ కథ రూపొందుతున్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ప్రభాస్‌ను ఇప్పటివరకు చూడని కొత్త కోణంలో ఈ సినిమాలో చూపించబోతున్నారనే ప్రచారం అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచుతోంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ నటి త్రిప్తి దిమ్రి నటిస్తోంది. 'యానిమల్' తర్వాత సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ఆమె నటిస్తున్న మరో చిత్రం కావడం విశేషం. మరోవైపు ప్రముఖ నటుడు వివేక్ ఒబెరాయ్ ఈ సినిమాలో ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు. ఇది ఆయనకు టాలీవుడ్‌లో పూర్తి స్థాయి తొలి భారీ ప్రాజెక్ట్‌గా చెప్పుకోవచ్చు. అలాగే కాంచన, ఐశ్వర్య దేశాయ్ తదితరులు కూడా కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ చిత్రం 2027 మార్చి 5న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది.

# రవితేజ అభిమానులకి గుడ్ న్యూస్.. 'ఇరుముడి' నుంచి భారీ అప్‌డేట్

మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న తాజా చిత్రం 'ఇరుముడి'పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రం ప్రకటించిన నాటి నుంచే సినీ అభిమానుల దృష్టిని ఆకర్షించింది. గత కొంతకాలంగా విభిన్నమైన కథలు, కొత్త తరహా పాత్రలతో ప్రేక్షకులను అలరించే ప్రయత్నం చేస్తున్న రవితేజ, ఈసారి కూడా మరో ఆసక్తికర కథతో ప్రేక్షకుల ముందుకు రానున్నారని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇప్పటికే చిత్రానికి సంబంధించిన పోస్టర్లు, ప్రచార కార్యక్రమాలు మంచి స్పందనను అందుకోగా, తాజాగా చిత్రబృందం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న గ్లింప్స్ విడుదల తేదీని అధికారికంగా ప్రకటించింది. 'హార్ట్ ఆఫ్ ఇరుముడి' పేరుతో ప్రత్యేక గ్లింప్స్‌ను జూన్ 3న విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ కూడా అభిమానులను ఆకట్టుకుంటోంది. సాధారణ యాక్షన్ లేదా మాస్ ప్రమోషన్‌కు భిన్నంగా, భావోద్వేగాలకు ప్రాధాన్యం ఇచ్చేలా పోస్టర్ డిజైన్ చేయడం ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా 'హార్ట్ ఆఫ్ ఇరుముడి' అనే టైటిల్‌తో గ్లింప్స్‌ను తీసుకురావడం వల్ల సినిమాలో ఎమోషనల్ కంటెంట్‌కు కీలక స్థానం ఉంటుందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. దర్శకుడు శివ నిర్వాణ సినిమాల్లో భావోద్వేగాలు, మానవ సంబంధాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది. 'ఇరుముడి'లో కూడా అదే తరహా భావోద్వేగాలతో పాటు రవితేజ మాస్ ఇమేజ్‌కు తగ్గ అంశాలను బ్యాలెన్స్‌గా చూపించనున్నట్లు తెలుస్తోంది. అందుకే ఈ గ్లింప్స్‌పై అభిమానుల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ఒకప్పుడు రవితేజ సినిమా అంటే కేవలం అభిమానులే కాదు, సాధారణ ప్రేక్షకులు కూడా ఆసక్తిగా ఎదురుచూసే పరిస్థితి ఉండేది. ఇప్పుడు 'ఇరుముడి' విషయంలో కూడా అలాంటి వాతావరణమే కనిపిస్తోంది. సినిమా ప్రకటన నుంచి వస్తున్న ప్రతి అప్‌డేట్ సోషల్ మీడియాలో మంచి స్పందనను అందుకుంటోంది. ముఖ్యంగా రవితేజను కొత్త కోణంలో చూపించబోతున్నారనే ప్రచారం సినిమాపై మరింత హైప్ తీసుకొచ్చింది. ఈ చిత్రంలో రవితేజ సరసన ప్రియా భవాని శంకర్ కథానాయికగా నటిస్తోంది. ఆమె పాత్ర కూడా కథలో కీలకంగా ఉండబోతున్నట్లు సమాచారం. మరోవైపు సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్ ఈ సినిమాకు స్వరాలు సమకూరుస్తున్నారు. భావోద్వేగ కథాంశాలకు సంగీతం ద్వారా మరింత బలం చేకూర్చడంలో జీవీ ప్రకాష్ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు అందరి దృష్టి జూన్ 3న విడుదల కానున్న 'హార్ట్ ఆఫ్ ఇరుముడి' గ్లింప్స్‌పైనే ఉంది. ఈ గ్లింప్స్ సినిమా కథ, రవితేజ పాత్ర, భావోద్వేగాల తీవ్రతపై కొంత క్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది.

# అభిమానుల కోసం రక్తమైనా చిందిస్తా

స్టార్ హీరో రామ్‌చరణ్ తన కొత్త సినిమా 'పెద్ది' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో అభిమానులను ఉత్సాహపరిచారు. బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా జూన్ 4న పాన్ ఇండియా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలో జాన్వీకపూర్ కథానాయికగా నటించింది. ఈ సందర్భంగా రామ్‌చరణ్ మాట్లాడుతూ.. విజయవాడ నా అదృష్టమైన నగరం. ఇక్కడే 'ఇంద్ర', 'ఖైదీ నంబర్ 150' సెలబ్రేషన్స్ చేశాం. ఆర్టిస్ట్‌గా నేను ఎన్నో కథలు వింటాను. అందులో కొన్ని నచ్చుతాయి. ఇంకొన్ని ఆశ్చర్యపరుస్తాయి. కానీ ఈ కథ విన్నప్పుడు హృదయానికి హత్తుకుంది. ఈ కథ విన్నప్పుడు హృదయానికి హత్తుకుంది. నాన్నగారు చెప్పినట్లు ఇలాంటి కథ పదేళ్లకు ఒకసారి మాత్రమే వస్తుంది. ఇంతమంచి కథను నా దగ్గరకు తీసుకొచ్చిన సుకుమార్‌గారికి ధన్యవాదాలు. బుచ్చిబాబు దీనిని ఒక సినిమా కథలా చెప్పలేదు. ఒక వ్యక్తి ప్రయాణంలా చెప్పారు. నా సినిమాల లైబ్రరీలో ఈ చిత్రం టాప్‌లో నిలుస్తుంది. ఈ సినిమాని చాలా ఇష్టం, ప్రేమతో చేశాను. ఇలాంటి కథ కోసం కాకపోతే ఇంకెప్పుడు కష్టపడతాం? ఇది పడి లేచిన మనిషి ప్రయాణం. ఈ చిత్రంతో బుచ్చిబాబు ఇండియాలో టాప్ డైరెక్టర్స్ జాబితాలో నిలుస్తారు. అభిమానుల కోసం చేతులు విరగొట్టుకుని పనిచేయడమే కాదు. రక్తమైనా చిందిస్తా. నాకు తెలిసిందల్లా సినిమాయే. నేను చనిపోయే వరకూ మిమ్మల్ని ఎంటర్‌టైన్ చేస్తా అంటూ చరణ్ తన అభిమానులపై ప్రేమను వ్యక్తం చేశారు.

# అప్పుడే మరో సినిమా.. గోపీచంద్ 34 షూటింగ్ షురూ.. !

టాలీవుడ్ యాక్టర్ గోపీచంద్ ప్రస్తుతం 'భరత వర్ష : సాగా ఆఫ్ శూల' సినిమాలో నటిస్తున్నాడని తెలిసిందే. సంకల్ప్ రెడ్డి డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది. కాగా ఈ మూవీ సెట్స్‌పై ఉండగానే గోపీచంద్ 34గా రాబోతున్న మరో సినిమాను కూడా లాంచ్ చేశాడు. పాపులర్ స్టంట్ మాస్టర్ వీ వెంకట్ ఈ సినిమాతో డెరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తుండటంతో మూవీ లవర్స్‌లో సినిమాపై ఆసక్తి నెలకొంది.

మేలో లాంచ్ అయిన ఈ సినిమా షూటింగ్ ఫైనల్‌గా నేడు షురూ అయింది. ఈ చిత్రంలో అనార్కలి నాజర్ ఈ చిత్రంలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. 70 ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్యామ్ సీఎస్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఈ చిత్రానికి సంబంధించిన నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలపై త్వరలో క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్. 'యాత్ర', 'ఆనందో బ్రహ్మ' వంటి విజయవంతమైన చిత్రాలను నిర్మించిన 70ఎఎ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి రీసెంట్‌గా విడుదలైన అనౌన్స్‌మెంట్ పోస్టర్ ప్రేక్షకుల్లో అంచనాలను పెంచేస్తుంది. మండుతున్న ఆకాశం, ఒక కొండపై గంభీరంగా నిలబడిన బ్లాక్ పాంథర్ విజువల్స్ చూస్తుంటే, ఇంటెన్స్ మైథికల్ యాక్షన్ డ్రామాగా సినిమా ఉండబోతుందని స్పష్టమవుతోంది. జాతీయ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా, రామకృష్ణ-మౌనిక ప్రొడక్షన్ డిజైనర్లుగా వ్యవహరిస్తున్నారు.

# స్వయంభూ కోసం నిఖిల్ ఇంత కష్టపడ్డారా?'

నిఖిల్ హీరోగా వస్తోన్న పాన్ ఇండియా చిత్రం 'స్వయంభూ' . ఈ మూవీకి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో సంయుక్త మీనన్, నభా నటేశ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. ఈ మూవీ రిలీజ్ తేదీని ఇంకా ప్రకటించలేదు. అయితే ఇవాళ నిఖిల్ బర్త్ డే కావడంతో మేకర్స్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఈ మూవీలో యోధుడిగా కనిపించేందుకు నిఖిల్ ఎంతలా కష్టపడ్డారో చూపించే వీడియోను రిలీజ్ చేశారు. యోధుడిలా మారేందుకు 45 రోజులు చాలా కఠినమైన శిక్షణ.. వియత్నాం పోరాట రోజులను పుట్టినరోజు కానుకగా చూపించినందుకు టీమ్ స్వయంభూకి ధన్యవాదాలు.. కష్టపడకుండా ఫలితం రాదు.. అంటూ నిఖిల్ ట్విటర్‌లో పోస్ట్ చేశారు. త్వరలోనే స్వయంభూ థియేటర్లలోకి వస్తుందంటూ ఫ్యాన్స్‌లో జోష్ నింపారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. నిఖిల్ పుట్టినరోజు సందర్భంగా స్పెషల్ వీడియోను మీరు కూడా చూసేయండి.

PRINTER,PUBLISHER AND OWNED BY M. A. NAVEEN KUMAR AND PRINTED AT M /S VANAMALI PUBLICATIONS , # 2-5-B , Revenue Ward No :2, Rudrampeta, Anantapur Rural & Mandal, Anantapur -515004, Ananthapuramu District, Andhra Pradesh PUBLISHED AT D. No 1-493 B, INDIRA GANDHI NAGAR , Anantapur -515001, Ananthapuramu District, Andhra Pradesh Editor : M. A .NAVEEN KUMAR Email : kumarmanaveen @gmail.com cell: 8919517176